epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుక.. మన పత్రిక
తెలుగు దినపత్రిక
సంపుటి: 19 | సంచిక: 140 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 22 మార్చి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

## ఇరాన్ యుద్ధం.. తీవ్ర రూపం




- దాడులను తీవ్రతరం చేసిన ఇరాన్ హిందూ మహాసముద్రం పైకి బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం

4

### యుద్ధం విరమించే ఆలోచనలో ఉన్నాం

- ట్రూత్ సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్



## మారుతున్న యుద్ధరీతులు



- యువత దేశ రక్షణకు నడుం బిగించాలి
- కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

3

### డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు
అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్న అధికారులు

2



### అర గ్యారంటీ కూడా అమలు కాలే
- వాటికి చట్టబద్ధత కల్పించాలని ప్రైవేట్ బిల్లు పెడతాం
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

3

### మొన్న భార్య.. నేడు భర్త
కరీంనగర్ టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ బలవన్మరణం



2

# సిద్దిపేటలో సరికొత్త శకం

### రేపు సీఎం చేతుల మీదుగా 'నర్మెట్ట' ఫ్యాక్టరీ ప్రారంభం



- ఏర్పాట్లను ముమ్మరంగా పరిశీలించిన మంత్రులు తుమ్మల, పొన్నం
- 32 ఎకరాలు.. 300 కోట్లతో రికార్డు స్థాయి నిర్మాణం
- కేవలం 16 నెలల వ్యవధిలోనే పనులు పూర్తి కావడం విశేషం
- వ్యర్థాలతో 4 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

సిద్దిపేట జిల్లా నర్మెటలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన భారీ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ కర్మాగారం అట్టహాసంగా ప్రారంభం కానున్న నేపథ్యంలో, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను ముమ్మరంగా పరిశీలించారు. 32 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో, 300 కోట్ల రూపాయల భారీ వ్యయంతో, కేవలం 16 నెలల రికార్డు కాలంలో పూర్తి చేసిన ఈ ప్రాజెక్టు ఉత్తర తెలంగాణ రైతాంగానికి వరప్రదాయినిగా మారనుంది.

వివరాలు 2వ పేజీలో



### నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో రైతు మేళా
ఆధునిక సాంకేతికతతోనే అధిక దిగుబడులు
రైతులను ఉత్సాహపరిచిన వంగ రాజేశ్వర్ రెడ్డి




3

### శ్రమ మాది.. శిలాఫలకాలు మీవా?
- నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మా శ్రమ ఫలితం
- కాళేశ్వరంతో వ్యవసాయాన్ని పండగ చేశాం
- సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి మేం నిర్మించాం
- ఒక్కటంటే ఒక్క పనిచేయని రేవంత్
- ప్రారంభోత్సవాలకు రావడం..రిబ్బన్ కట్ చేయడం మీ వంతా
- మీడియా సమావేశంలో మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు

వివరాలు 3వ పేజీలో





### ఆధ్యాత్మిక కేంద్రాలుగా టీటీడీ ఆలయాలు
- కాలుష్య రహితంగా తిరుమల క్షేత్రం అభివృద్ధి
- అధికారులకు సీఎం చంద్రబాబు సూచనలు

5

### జీవన్‌రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి చర్చలు



- పార్టీ మారే ఆలోచన విరమించుకోవాలని వినతి
- పార్టీలో అవమానం జరుగుతుంటే ఎలా అని జీవన్ నిలదీత
- భవిష్యత్ కార్యాచరణను నేడు చెబుతానన్న జీవన్ రెడ్డి

2

# జీవన్‌రెడ్డితో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి చర్చలు





- ప్రార్టీ మారే ఆలోచన విరమించుకోవాలని వినతి
- పార్టీలో అవమానం జరుగుతుంటే ఎలా అని జీవన్ నిలదీత
- భవిష్యత్ కార్యాచరణను నేడు చెబుతానన్న జీవన్ రెడ్డి

**జగిత్యాల,మార్చి21:** పార్టీ మారతానన్న కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డిని బుజ్జగించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్, ఎమ్మెల్యే సత్యం భేటీ అయ్యారు. గంటకుపైగా సమావేశమయ్యారు. పార్టీలో గౌరవం దక్కడం లేదని ఈ సందర్భంగా మంత్రుల ముందు జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సమస్య ఉంటే అధిష్టానంతో మాట్లాడుదామని, పార్టీ మారే ఆలోచన మంచిది కాదని సూచించారు. దీనికి జీవన్ రెడ్డి పెద్దగా స్పందించలేదు. ఈ భేటీ అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. జీవన్‌రెడ్డి 4 దశాబ్దాలుగా పార్టీలో ఉన్నారని అన్నారు. ఆయనతో అనేక అంశాలు చర్చించినట్లు తెలిపారు. ఆయన ఆవేదనను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ భేటీ అనంతరం జీవన్‌రెడ్డి మాట్లాడారు. తన నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదన్నారు. పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తానని చెప్పారు. కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్న మాజీ మంత్రి, సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారంతో ఇద్దరు మంత్రులను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. పార్టీ వీడకుండా ఉండేందుకు ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ సంప్రదింపులు మొదలుపెట్టారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ.. అసలు కాంగ్రెస్ నాయకులకు అన్యాయం చేయడంపై జీవన్ రెడ్డి కొంతకాలంగా బహిరంగంగానే అసమ్మతి తెలుపు తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కూడా ఆయన అధిష్ఠానాన్ని కోరారు. కానీ హైకమాండ్ పట్టించుకోకపోవడంతో పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో సమావేశానికి రావాలని రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆహ్వానించారు. కానీ మీనాక్షి నటరాజన్‌తో జరగాల్సిన మీటింగ్‌కు జీవన్ రెడ్డి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలోనే జీవన్ రెడ్డి ఇంటికి ఉదయం మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెళ్లారు. జీవన్ రెడ్డితో అల్పాహారం చేస్తూ ముచ్చటిస్తున్నారు. కాగా, రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఇవాళ కాంగ్రెస్ పార్టీ లేదని జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సమయంలో మీడియాను లోపలికి అనుమతించకుండా రహస్యంగా చర్చించారు. ఈ నెల 25వ తేదీన కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా చేస్తున్నారని సమాచారం.

# తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి



- ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు
- హైదరాబాద్ ఈద్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు



**హైదరాబాద్,మార్చి21:** దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అల్లాహ్‌ను స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసారు. తెలుగు రాష్ట్రాల్లోనూ రంజాన్ శోభ కనిపించింది. పవిత్ర దినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్, విజయవాడ, వరంగల్, విశాఖ సహా గ్రామగ్రామాన ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయి. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. హైదరాబాద్ మీరాలం ఈద్గా వద్ద వేలాదిగా ముస్లింలు ప్రార్థనల్లో పాల్గొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో వందలాది ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. అలాగే పాతబస్తీ, యనమలకుదురు ప్రాంతాల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనల్లో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షుబ్లీ, టీడీపీ నేత నాగుల్ మీరా, బీజేపీ నేత సయ్యద్ బాషా, వైసీపీ నేత దేవినేని అవినాశ్ పాల్గొన్నారు. ఇక, హైదరాబాద్ నగరం సైతం రంజాన్ వేడుకలకు సిద్ధమైంది. ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు సిద్ధమవుతున్నారు ముస్లిం సోదరులు. చరిత్రాత్మక మక్కా మసీదులో రంజాన్ వేడుకలు ఇవాళ(శనివారం) ఉదయం 10గంటలకు ప్రారంభంకానున్నాయి. మక్కా మసీదులో భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు చేయనున్నారు. పాతబస్తీలో రద్దీని దృష్టిలో ఉంచుకుని మక్కా మసీదు పరిసరాల్లో వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. మక్కా మసీదులో ప్రత్యేక ఈద్ ప్రార్థనలు, భారీ ఇఫ్తార్ విందుల కోసం పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అలాగే మీరాలం ట్యాంక్ వద్ద ఉన్న ఈద్గాకు పెద్ద సంఖ్యలో ముస్లింలు చేరుకుంటున్నారు. మరికొద్దిసేపట్లో సామూహిక ప్రార్థనలు ప్రారంభం కానున్నాయి. మీరాలం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. లా అండ్ ఆర్డర్, క్విక్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌లతో భద్రతను ఏర్పాటు చేశారు. రద్దీ నేపథ్యంలో మీరాలం పరిసర ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. ఈనెల 19న నెలవంక కనిపించకపోవడంతో భారతదేశంలో రంజాన్ పండుగను శనివారం జరుపుకుంటున్నారు.

# సిద్దిపేటలో సరికొత్త శకం



**సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో పండుగ వాతావరణం నెలకొంది. రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేపు ఈ భారీ కర్మాగారం అట్టహాసంగా ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ శనివారం క్షేత్ర స్థాయిలో పర్యటించి ఏర్పాట్లను ముమ్మరంగా సమీక్షించారు.

## భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి

ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా మంత్రులు ముందుగా హెలిప్యాడ్‌ను పరిశీలించారు. భద్రతా పరమైన చర్యలపై పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఆ తర్వాత కర్మాగారం ప్రారంభోత్సవ ప్రాంగణం, భారీ బహిరంగ సభ కోసం సిద్ధం చేసిన స్థలాన్ని అడిగి తెలుసుకున్నారు. సభా ప్రాంగణం వద్దే ఏర్పాటు చేసిన 150 ప్రత్యేక స్టాళ్లను వారు నిశితంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న నూతన రిఫైనరీ ప్రదేశాన్ని కూడా వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు, అధికారులు పాలుపంచుకున్నారు.

## రైతులకు కల్పతరువు ఆయిల్ పామ్

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు తాను ప్రత్యేకంగా శ్రమించానని గుర్తు చేసుకున్నారు. ఈ పంట రైతుల పాలిట కల్పతరువు లాంటిదన్నారు. వర్షాభావ పరిస్థితులు ఎదురైనా, కోతుల బెడద ఉన్నా ఈ పంటకు పెద్దగా నష్టం వాటిల్లదని స్పష్టం చేశారు. ఉత్తర తెలంగాణ రైతాంగానికి ఈ ఫ్యాక్టరీ ఒక ప్రధాన కేంద్రంగా అవతరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులంతా సంప్రదాయ పంటల నుంచి లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కర్మాగారం గంటకు 30 నుంచి 180 టన్నుల వరకు క్రషింగ్ చేయగల భారీ సామర్థ్యం కలిగి ఉందని వివరించారు.

## దేశంలోనే అగ్రగామిగా..

దేశవ్యాప్తంగా ఆయిల్ పామ్ ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రులు ఇరువురు ఉద్ఘాటించారు. స్థిరమైన, నిరంతర ఆదాయాన్ని అందించే ఈ పంటను సాగు చేసేందుకు రైతులు పెద్ద ఎత్తున ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. రేపు జరగనున్న ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, రిఫైనరీ శంకుస్థాపన కార్యక్రమాలకు రైతాంగం, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## 16 నెలల్లోనే పూర్తి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తెలంగాణ వ్యవసాయ రంగంలో ఈ కర్మాగారం ఒక సువర్ణాధ్యాయాన్ని లిఖిస్తుందని అభివర్ణించారు. 32 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 300 కోట్ల రూపాయల భారీ వ్యయంతో దీనిని నిర్మించినట్లు వెల్లడించారు. కేవలం 16 నెలల రికార్డు వ్యవధిలోనే నిర్మాణం పూర్తి చేయడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత అని ఆయన కొనియాడారు. రాజధాని హైదరాబాద్ మినహాయించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. గతంలో రైతులు పండించిన పంటను ప్రాసెసింగ్ కోసం సుదూర ప్రాంతమైన అశ్వారావుపేటకు తరలించాల్సి వచ్చేదని, ఇకపై ఆ కష్టాలు తప్పుతాయని, ఇక్కడే పూర్తి స్థాయి ప్రాసెసింగ్ జరుగుతుందని భరోసా ఇచ్చారు.

## విద్యుత్ ఉత్పత్తి.. వెనువెంటనే చెల్లింపులు

ఈ ఫ్యాక్టరీలో కేవలం నూనె ఉత్పత్తి మాత్రమే కాకుండా, మిగిలిన వ్యర్థాలతో ఏకంగా 4 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కూడా చేయనున్నట్లు మంత్రి తుమ్మల ప్రకటించారు. ఇక్కడే నూతనంగా రిఫైనరీని సైతం ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా తయారైన నాణ్యమైన వంట నూనెను నేరుగా 'విజయ' బ్రాండ్ పేరుతో వినియోగదారులకు అందిస్తామని ఆయన సంతోషంగా వెల్లడించారు. ఆయిల్ పామ్ గెలలు అమ్మిన కేవలం 3 రోజుల్లోనే రైతులకు రావాల్సిన డబ్బులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు.

# మొన్న భార్య ...నేడు భర్త ఆత్మహత్య ...

## కరీంనగర్ టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ బలవన్మరణం



కరీంనగర్,మార్చి21: కరీంనగర్ టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ నెల 18వ తేదీన చంద్రశేఖర్ భార్య దివ్య ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన చంద్రశేఖర్.. ఇల్లంతకుంట మండలం సీతంపేటలోని అత్తగారింట్లో ఉరివేసుకున్నాడు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సీతంపేటకు చెందిన దివ్య(30)కు 2016లో దేసు చంద్రశేఖర్‌తో వివాహమైంది. ప్రస్తుతం వీరు కరీంనగర్‌లోని హనుమాన్‌నగర్‌లో ఉంటుండగా.. చంద్రశేఖర్ టూటౌన్‌లో ఎస్సైగా పనిచేస్తున్నాడు. వీరికి ఇద్దరు కొడుకులు.చంద్రశేఖర్ రోజుమాదిరిగా మంగళవారం ఇద్దరు పిల్లలను పాఠశాలలో వదిలి డ్యూటీకి వెళ్లాడు. కాగా దివ్య కొద్దిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఆమె గన్నేరుపూలు, ఆకులు మిక్సీ చేసుకొని తాగింది. విషయాన్ని తల్లిదండ్రులకు ఫోన్‌చేసి చెప్పింది. సమాచారం తెలిసిన భర్త దివ్యను హైదరాబాద్‌లోని హాస్పిటల్‌కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా, దివ్య మృతికి చంద్రశేఖర్ కారణమని.. ఆమె అంత్యక్రియల సందర్భంగా ఎస్సైపై సీతంపేట గ్రామస్తులు దాడి చేశారు. ఆ సమయంలో ఆ దాడిని దివ్య తండ్రి అడ్డుకోవడం గమనార్హం. ఈ క్రమంలో భార్య మృతిని తట్టుకోలేని చంద్రశేఖర్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు

## అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్న అధికారులు

**రంగారెడ్డి,మార్చి21:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. డ్రగ్ పెడ్లర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అభిషేక్ సింగ్‌ను సిట్ బృందం అదుపులోకి తీసుకుంది. నిందితుల్లో ఒక్కరైన కౌశిక్ రవి ఇచ్చిన సమాచారంతో నాలుగు బృందాలుగా ఏర్పడిన సిట్ ఎట్టకేలకు అతణ్ని పట్టుకుంది. హైదరాబాద్‌లోనే అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకోవడం గమనార్హం. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ పార్టీకి అభిషేక్ సింగ్ డ్రగ్స్ సప్లై చేశాడు. హైదరాబాద్ క్షఖీఖీ వద్ద అభిషేక్ సింగ్ నుంచి రోహిత్ డ్రైవర్ శరత్ డ్రగ్స్ కొనుగోలు చేశాడు. అనంతరం పార్టీలో నమిత్ శర్మ, రోహిత్ రెడ్డి, రితేశ్‌రెడ్డి, పుట్టా మహేశ్ కుమార్, అర్జున్ రెడ్డి, కౌశిక్ రవి డ్రగ్స్ వినియోగించారు. నమిత్ శర్మ మూడు రకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రక్త పరీక్షల్లో బయటపడగా.. పైలట్ రోహిత్ రెడ్డి, రితేశ్ రెడ్డి, అర్జున్ రెడ్డి మద్యంలో కొకైన్ కలుపుకుని తాగినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. ఞూజాగా, అభిషేక్ సింగ్ పోలీసులకు చిక్కడంతో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అభిషేక్ సింగ్ నుంచి ఇంకా ఎవరెవరూ డ్రగ్స్ కొనుగోలు చేశారు? అనే విషయంపైనా కూపీ లాగుతున్నారు సిట్ అధికారులు. మరోవైపు అతని ఫోన్‌లో కీలక డేటా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అభిషేక్ సింగ్ సెల్ ఫోన్ డేటాను విశ్లేస్తున్నారు సిట్ అధికారులు.

# కుళ్లిపోయిన పదార్థాలతో సమోసాలు

**హైదరాబాద్,మార్చి21:** హైదరాబాద్ లోని కుల్సుంపురా ప్రాంతంలో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. కుళ్లిపోయిన పదార్థాలతో సమోసాలు, పఫ్స్ తయారు చేసి నగరంలోని ప్రముఖ హోటళ్లకు సరఫరా చేస్తున్న నిందితుడిని అధికారులు అరెస్ట్ చేశారు. అబ్దుల్ అనే వ్యక్తి అపరిశుభ్ర వాతావరణంలో నాసిరకం పదార్థాలతో ఆహారం తయారు చేస్తున్నట్లు దర్యాప్తులో బయటపడింది. ముఖ్యంగా కుళ్లిపోయిన గుడ్లతో ఎగ్ పఫ్స్ తయారు చేసి హోటళ్లకు పంపిస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయం తెలిసిన వెంటనే అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పెద్ద మొత్తంలో పాడైన, నాసిరకం ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఊఈం÷ అధికారులు కేసు నమోదు చేసి అబ్దుల్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనతో కుల్సుంపురా ప్రాంతంలో తయారవుతున్న ఫుడ్ ఐటమ్స్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండలని అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోను హైదరాబాద్ పోలీసులు సోషల్ మీడియాలో ఓ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో అపరిశుభ్ర పరిస్థితుల్లో తయారవుతున్న ఆహారం కనపడుతుంది. హైదరాబాద్ ఫుడ్ అడల్టేషన్ సర్వేలెన్స్ టీం, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, కులసుంపుర పోలీస్ సమన్వయంతో ఈ దాడి చేపట్టారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా నిర్వహించిన ఈ దాడిలో 73 ఏళ్ల అబ్దుల్ రషీద్ అనే వ్యక్తి ఎలాంటి చట్టబద్ధ అనుమతులు లేకుండా సమోసాల తయారీ యూనిట్ నిర్వహిస్తున్నట్లు బయటపడింది. అతనికి ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్, ÷ర్ సేఫ్టీ క్లియరెన్స్ ఏదీ లేకపోవడం గమనార్హం. దర్యాప్తులో భాగంగా కుళ్లిపోయిన గుడ్లు, పలుమార్లు వాడిన వంటనూనె వంటి నాసిరకం పదార్థాలతో ఆహారం తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ యూనిట్‌లో అపరిశుభ్ర పరిస్థితుల్లో సమోసాలు, ఇతర ఫుడ్ ఐటమ్స్ తయారు చేసి నగరంలోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు తేలింది. దాడి సమయంలో సుమారు రూ.5 లక్షల విలువైన నాసిరకం ఆహార పదార్థాలు, ముడి సరుకులు, యంత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో వివిధ రకాల సమోసాలు, మైదా, స్వీట్ కార్న్ వంటి ముడి పదార్థాలు కూడా ఉన్నాయి. నిందితుడు అబ్దుల్ రషీద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేశారు. హైదరాబాద్ సిటీ పోలీసులు ఆహార కల్తీపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు అప్రమత్తంగా ఉండి ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలని సూచించారు. హోటళ్లకు సరఫరా చేసే ఆహార పదార్థాల నాణ్యతపై కఠినంగా పర్యవేక్షణ కొనసాగిస్తామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు

# గ్యాస్ కొరత నివారణకు కేంద్రం చర్యలు

## 20శాతం అదనపు కమర్షియల్ గ్యాస్ సరఫరా



**న్యూఢిల్లీ,మార్చి21:** వాణిజ్య గ్యాస్ కొరతను అధిగమించేందుకు చర్యలు చేపట్టిన కేంద్రం.. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వాణిజ్య ఎల్పీజీలో అదనంగా 20శాతం కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. తాజా చర్యతో సంక్షోభ కాలానికి ముందున్న కేటాయింపుల్లో 50శాతానికి చేరినట్లయ్యిందని పేర్కొంది. అయితే, వీటిలో హోటళ్లు, రెస్టరంట్లు, దాబాలు, పారిశ్రామిక క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కమ్యూనిటీ కిచెన్‌లు, సబ్సిడీల్లో ఆహారం అందించే కేంద్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం సూచించింది. చమురు కంపెనీల వద్ద రిజిస్టరైన వాణిజ్య సంస్థలతోపాటు పీఎన్‌జీ (పైపు ద్వారా గ్యాస్ పంపిణీ) కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వాటికే ఈ అదనపు కేటాయింపు వర్తిస్తుందని కేంద్రం పేర్కొంది. మార్చి 23 నుంచి నుంచి ఈ అదనపు కేటాయింపులు సరఫరా చేస్తామని తెలిపింది. దీంతోపాటు వలస కూలీలకు ఐదు కిలోల గ్యాస్ సిలిండర్లు అందజేయాలని సూచించింది. సిలిండర్లు పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని ఆదేశించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు పెట్రోలియంశాఖ కార్యదర్శి లేఖ రాశారు.

# శ్రమ మాది.. శిలాఫలకాలు మీవా?

- నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మా శ్రమ ఫలితం
- కాళేశ్వరంతో వ్యవసాయాన్ని పండగ చేశాం
- సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి మేం నిర్మించాం
- ఒక్కటంటే ఒక్క పనిచేయని రేవంత్
- ప్రాంభోత్సవాలకు రావడం..రిబ్బన్ కట్ చేయడం మీ వంతా
- మీడియా సమావేశంలో మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట,మార్చి21:** సిద్దిపేట నియోజకవర్గానికి చేసిన ద్రోహం, నిధుల రద్దుపై ముఖ్యమంత్రి వివరణ ఇవ్వాలని స్తానిక ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ ప్రారంభించబోయే అభివృద్ధి పనుల్లో ఏ ఒక్కటీ కాంగ్రెస్ ఇచ్చిందని లేదని.. అవన్నీ బీఆర్ఎస్ హయాంలో నిర్మించుకున్నవే అని తెలిపారు. శ్రమ ఫలితం మాది, శిలాఫలకాలు మీవా? అంటూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకుతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఘాటు విమర్శలు చేశారు. సీఎం రేవంత్ ఆదివారం సిద్దిపేట పర్యటన నేపథ్యంలో పలు ప్రశ్నలు సంధించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మేం అసెంబ్లీలో చేసిన ఒత్తిడితోనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చిందని హరీశ్ రావు తెలిపారు. మా పోరాటం ఫలితంగానే ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను హరీశ్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.సిద్దిపేట జిల్లా నర్మెట్టలో 365 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి రేపు ప్రారంభించే ఆయిల్ ఫ్యాక్టరీ 2021లోనే ప్రారంభించాం. ఈ ఆయిల్ ఫామ్‌కి ప్రాణాధారం కాళేశ్వరం ప్రాజెక్టు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అన్న రేవంత్ రెడ్డి తన వైఖరి మార్చుకోవాలి. కాళేశ్వరాన్ని అడ్డుకోవడానికి ఆయన అనేక ప్రయత్నాలు చేశారు. మొక్కవోని దీక్షతో పూర్తి చేసింది మేము. ఇప్పటికైనా కాళేశ్వరంపై చిల్లర మాటలు మానుకో అని హితవు చెప్పారు. ఆ ప్రాజెక్టు పూర్తి చేయడంలో అనేక విధాలుగా శ్రమ పడ్డాం. 20 కోట్ల లీటర్ల నీటి నిలువ సామర్థ్యం కలిగిన పాండ్ నిర్మించాం. మలేషియా టెక్నాలజీతో ఇండియాలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించాం అన్నారు. బీఆర్ఎస్ కృషి ఫలితమే ఆయిల్ ఫ్యాక్టరీ. దాన్ని ఈరోజు రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి, రెండు పీహెచ్సీలు నేను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండగా మంజూరు చేసి పూర్తి చేసినవి. వీటికి మీరు శిలాఫలకం వేసుకుని ప్రారంభిస్తున్నారు. ఇందులో మీరు చేసిందేమీ లేదు. మేము ఆలయాలు, విద్యాలయాలు, రిజర్వాయర్లు, జైళ్లు నిర్మించాం. రూ.78కోట్లతో 30 ఎకరాల్లో జిల్లా జైలు నిర్మించాం. కట్టించింది మేము, శిలాఫలకం మీరు వేసుకున్నారు. చేసుకో నాకేమీ ఈర్ష్య లేదు. కానీ శ్రమ ఎవరిది, శిలాఫలకం ఎవరిది?. కనపడిన ప్రతి దేవుడు మీద ఒట్టుపెట్టి రుణమాఫీ అన్నారు.. అది ఇప్పటికీ కాలేదు. సిద్దిపేట జిల్లాలో 22వేల మంది రైతులకు రూ.300కోట్ల రుణమాఫీ పెండింగ్‌లో ఉంది. ఒక నర్మెట్టలోనే 350మంది రైతులకు రుణమాఫీ కాలేదు. మా నియోజకవర్గంలో రుణమాఫీ అయ్యింది 48 శాతం, కానిది 52 శాతం. మూడు పంటలకు రైతు బంధు ఎగ్గొట్టారు. రేపు ఏ రైతు బంధు ఇస్తున్నారో రేవంత్ తెలపాలని డిమాండ్ చేశారు. పంటల బీమా రెండున్నర ఏళ్లుగా చేయలేదు. నష్టపోయిన రైతులకి ఒక్క రూపాయీ పరిహారం ఇవ్వలేదు. వడగళ్ల బాధిత రైతులకు నిధులు విడుదల చేయాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఏ ఒక్క పనీ సిద్దిపేటకు ఇవ్వలేదు. సిద్దిపేటలో జరుగుతున్న రూ.1071 కోట్ల పనులనూ అర్థాంతరంగా రద్దు చేశారు. ఆ నిధులు వెంటనే పునరుద్ధరించాలి. ప్రభుత్వ వెటర్నరీ కాలేజీ, రంగనాయకసాగర్ టూరిజం, శిల్పారామం, స్పోర్ట్స్ స్టేడియం ఇలా అనేక పనులు రద్దు చేశారు. వీటిలో కొన్నిటిని కొడంగల్?కు రేవంత్ ఎత్తుకుపోయారు. ఇది ఒక ముఖ్యమంత్రి చేయాల్సిన పనేనా?. ఏ ముఖం పెట్టుకుని సిద్దిపేటకు వస్తున్నారు. మీరు రద్దు చేసిన గొప్పలు చెప్పుకోవడానికి వస్తున్నావా?' అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో దాదాపు 10 లక్షల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేశారని హరీశ్‌రావు తెలిపారు. క్వింటాల్‌కు రూ. 2400 మద్దతు ధర ఉంటే.. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో నిన్నటిదాకా రైతులు బయట దళారులకు రూ. 1600-1700లకే అమ్ముకుని తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం ముందే ఈ కేంద్రాలను ప్రారంభించి ఉంటే రైతులందరికీ మేలు జరిగేదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇప్పటికే 20 నుంచి 25 శాతం మొక్కజొన్న దళారుల చేతుల్లోకి వెళ్లిపోయిందని చెప్పారు. ఇప్పటికైనా రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని సూచించారు. మన ప్రాంతంలో సన్‌ఫ్లవర్ కూడా బాగా సాగు చేస్తున్నారని.. దానికి కూడా ఈరోజు కొనుగోలు కేంద్రం ప్రారంభించామని హరీశ్‌రావు తెలిపారు. సన్‌ఫ్లవర్‌కు క్వింటాల్‌కు రూ. 7721 మద్దతు ధర ఉందని.. రైతులు దీన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఆదాయం పొందాలని సూచించారు. సన్‌ఫ్లవర్ తక్కువ కాలంలో పూర్తయ్యే పంట.. దీనివల్ల అధిక ఆదాయంతో పాటు మంచి దిగుబడి కూడా వస్తుందని అన్నారు. పంట మార్పిడికి కూడా ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. రాబోయే రోజుల్లో దీన్ని ఇంకా ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ యాసంగిలో మన సిద్దిపేట ప్రాంతంలో ఇంత మంచి దిగుబడి వస్తుందంటే, ఈ స్థాయిలో పంటలు పండుతున్నాయంటే దానికి ఏకైక కారణం కాళేశ్వరం ప్రాజెక్టే అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఒకప్పుడు సిద్దిపేట నియోజకవర్గంలో యాసంగి సాగు కేవలం 8 వేల ఎకరాలు మాత్రమే ఉండేది. కానీ ఇవాళ కాళేశ్వరం జలాల పుణ్యమా అని అది పదింతలు పెరిగి ఏకంగా 80 వేల ఎకరాల్లో యాసంగి సాగు జరుగుతోందని తెలిపారు. 2005వ సంవత్సరంలో కరువు వచ్చిన పరిస్థితులు నాకు ఇంకా బాగా గుర్తున్నాయన్నారు. తాగడానికి నీళ్లు లేక, పశువులకు గడ్డి లేక అల్లాడిపోయామని పేర్కొన్నారు. పశువులను బతికించుకోవడానికి చిన్నకోడూరు, రాజగోపాల్‌పేట, నంగునూరులో పశుగ్రాస కేంద్రాలు పెట్టి ఆంధ్రా నుంచి 40 లక్షల మెట్రిక్ టన్నుల గడ్డి తెచ్చి రైతులకు సప్లై చేశామని గుర్తుచేశారు. కానీ కాళేశ్వరం ప్రాజెక్టు వచ్చాక సిద్దిపేట దరిదాపుల్లో కరువు అనే మాటే లేదని తెలిపారు. వానలు పడినా, పడకపోయినా కాలంతో సంబంధం లేకుండా రైతులు రెండు పంటలు పండిస్తూ బంగారం లాంటి దిగుబడులు సాధిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఒకప్పుడు కరువుతో అల్లాడిన మన ప్రాంతానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఒక వరంలా మారిందని హరీశ్‌రావు తెలిపారు. ఈ ప్రాజెక్టు మన ప్రాంత రూపురేఖలను మార్చేసి, వ్యవసాయానికి కొత్త దిశానిర్దేశర చేసిందని పేర్కొన్నారు. రైతులు ఎవరూ దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల ద్వారానే తమ పంటను అమ్ముకుని ప్రభుత్వ మద్దతు ధరను పూర్తిస్థాయిలో పొందాలని సూచించారు

# ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు లేదు

- వాటికి చట్టబద్ధత కల్పించాలని ప్రైవేట్ బిల్లు పెడతాం
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్




**హైదరాబాద్, మార్చి21:** ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోసం అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెల్లడించారు. ఈ విషయంలో అసెంబ్లీ స్పీకర్, శాసనమండలి చైర్మన్‌ను కలుస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు కాలేదన్నారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీల బిల్లుకు మద్దతు కోసం అన్నిపార్టీలకు లేఖలు రాస్తామని చెప్పుకొచ్చారు. 840 రోజులు అయినా ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయట్లేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు పెద్ద ఫ్రాడ్ అని ఎద్దేవా చేశారు. సీఎం సంతకం చేసిన ఎందుకు దొరకడం లేదని నిలదీశారు. ఈ ఫైల్ ఢిల్లీ విమాన ప్రయాణంలో పోయిందా..?, ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదంలో కాలిపోయిందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ సర్కార్ ఇంకా ఒక బ్జడెట్ మాత్రమే ప్రవేశపెట్టాల్సి ఉందని.. ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు చట్టమైతే అన్నివర్గాలకు లాభం కలుగుతుందని చెప్పుకొచ్చారు. ప్రజల తరఫున ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడుతున్నామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టిన చరిత్ర అసెంబ్లీకి ఉందని ప్రస్తావించారు.ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. బీజేపీ ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టిందని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును బీజేపీ వ్యతిరేకించినా ఇబ్బంది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం కోటి మోసాలు చేసిందని ధ్వజమెత్తారు. ప్రజల నుంచి ఓట్లు రాబట్టడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల హామీల అమలు చట్టంపై సంతకం చేశారని ఉభయ సభల్లో గత గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తన ప్రసంగంలో చెప్పారని ప్రస్తావించారు.

# నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో రైతు మేళా

- ఆధునిక సాంకేతికతతోనే అధిక దిగుబడులు
- రైతులను ఉత్సాహపరిచిన వంగ రాజేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట, మార్చి21:** నంగునూరు మండలం నర్మెట్టలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో రైతు మేళా ఉత్సవాలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ నాయకుడు వంగ రాజేశ్వర్ రెడ్డి హాజరై రైతుల్లో ఉత్సాహాన్ని నింపారు. వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ సంస్థలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన తన బృందంతో కలిసి సందర్శించారు.

## నూతన సాగు విధానాలపై అవగాహన

వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను రైతులు గమనించాలని రాజేశ్వర్ రెడ్డి సూచించారు. స్టాళ్లలో ప్రదర్శించిన ఆధునిక వ్యవసాయ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం, పంటల పెంపకం విధానాల గురించి ఆయన ఆరా తీశారు. ఇలాంటి మేళాలు నూతన సాంకేతికతను రైతులకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆధునిక యంత్రాలు, కొత్త పంటల నమూనాలు, లైవ్ స్టాక్ ప్రదర్శనలు రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పిస్తాయని వివరించారు.

## దిగుబడులు పెంచుకోవాలని పిలుపు

రైతులు ఈ మేళాలను సద్వినియోగం చేసుకుని కొత్త పద్ధతులు నేర్చుకోవాలని రాజేశ్వర్ రెడ్డి కోరారు. తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. వ్యవసాయ నిపుణులు, ప్రభుత్వ శాఖలు సమగ్ర సమాచారం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమకు అవసరమైన సమాచారాన్ని, పరికరాల వివరాలను సేకరించారు. కార్యక్రమం మొత్తం సందడిగా, ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

# మారుతున్న యుద్ధరీతులు

**యువత దేశ రక్షణకు నడుం బిగించాలి**

**కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్**



**న్యూఢిల్లీ, మార్చి 21:** నేటి రోజుల్లో యుద్ధం అంటే కేవలం సరిహద్దుల్లో జరిగే ఘర్షణ మాత్రమే కాదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.ఆధునిక యుద్ధ పరిస్థితులకు అనుగుణంగా దేశంలో ఆయుధ సంపత్తిని అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అందులో భాగంగానే సాయుధ దళాలకు అధునాతన, స్వదేశీ ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశ రక్షణలో యువత కూడా తమ వంతు పాత్ర పోషించాలని రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. ఎటువంటి సమస్యనైనా ఎదుర్కోగలిగేలా క్రమశిక్షణ, మానసిక దృఢత్వం పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుతం యుద్ధం సరిహద్దులను దాటిందని.. ఆర్థిక, డిజిటల్, ఇంధన, ఆహార భద్రతలు కూడా జాతీయ భద్రతలో భాగమయ్యాయని అన్నారు. వాటి ద్వారా ఒక దేశం మరో దేశాన్ని బలహీనపరిచే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి ప్రతి పౌరుడు అన్ని వేళలా దేశ రక్షణ కోసం సన్నద్ధమై ఉండాలని పిలుపునిచ్చారు. ఉత్తరాఖండ్‌లోని సైనిక పాఠశాల ఆవిర్భావ దినోత్సవంలో వర్చువల్‌గా పాల్గొన్న రాజ్‌నాథ్ మాట్లాడుతూ..ఈ వ్యాఖ్యలు చేశారు. సైన్యం, పౌరులు బలంగా ఉన్నప్పుడే దేశం ముందడుగు వేస్తుందన్నారు. దేశ రక్షణలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ)లో ప్రవేశాల సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గతంలో 17 లక్షలుగా ఉన్న నియామకాలను 20 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ప్రజా-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) నమూనాలో దేశవ్యాప్తంగా 100 కొత్త సైనిక పాఠశాలలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సైనిక పాఠశాలల్లో బాలికలు ఎక్కువ సంఖ్యలో చేరుతుండడాన్ని చరిత్రాత్మకమైన ముందడుగు అని అభివర్ణించారు. ఈ నిర్ణయం దేశ 'నారీ శక్తి'ని మరింత బలోపేతం చేస్తోందన్నారు. బాలికా క్యాడెట్లు తమ సామర్థ్యాలను నిరంతరం నిరూపించుకుంటున్నారని, వివిధ రంగాలలో భవిష్యత్ నాయకులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు.

# ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావం

**డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం**

**రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలు: రాహుల్**



**న్యూఢిల్లీ, మార్చి 21:** పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో దేశీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. రూపాయి విలువ పతనం, ఇంధనం ధరలు పెరగడం రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. డాలర్‌తో పోల్చిస్తే రూపాయి విలువ ఆల్ టైమ్ కనిష్టానికి పడిపోయింది. త్వరలోనే అది 100 మార్క్‌ను తాకవచ్చు. పారిశ్రామిక ఇంధనం ధరల్లో స్వల్ప పెరుగుదల చోటుచేసుకుంది. ఇవి కేవలం గణాం కాలు కావు. ద్రవ్యోల్బణం పెరగబోతోందనడానికి సంకే తాలు అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. కరెన్సీ పతనం, ధరలు పెరుగుదల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభా వం చూపుతాయన్నారు. ఇది సాధారణ పరిస్థితి అని ప్రభుత్వం చెప్పవచ్చు కానీ వాస్తవం అందుకు భిన్నంగా ఉందని, సామాన్యుడి జేబుకు చిల్లుపడుతుందని అన్నారు. సామాన్యుడిపై నాలుగు రకాలుగా ద్రవ్యోల్బణం ప్రభావం పడుతుందని రాహుల్ పేర్కొన్నారు. వస్తువుల ఉత్పత్తి, రవాణా ఖర్చులు పెరుగుతాయని, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై (ఎంఎస్ఎంఈ) తీవ్ర ప్రభావం పడి అవి కుదేలవు తాయని, ప్రతి వస్తువు ధర పెరిగిపోతుందని, విదేశీ పెట్టుబడులు దేశం నుంచి వేగంగా తరిలిపోతాయని, ఇందువల్ల స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి లోనవుతాయని చెప్పారు. త్వరలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికలు జరగనున్నాయని, అవి పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను ప్రభుత్వం భారీగా పెంచుతుందని రాహుల్ జోస్యం చెప్పారు. కేంద్రంపై నేరుగా విరుచుపడుతూ... ఆర్థిక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే స్పష్టమైన ప్రణాళిక ఏదీ కేంద్రం వద్ద లేదని అన్నారు. 'మోదీ ప్రభుత్వానికి దిశానిర్దేశర కానీ వ్యూహం కానీ లేవు. వారి వద్ద ఒట్టి మాటలే ఉన్నాయి. ప్రభుత్వం ఏమి చెబుతుందనేది కాదు..సామాన్యుడి పళ్ళెంలో ఏమి మిగిలిందనేదే అసలు ప్రశ్న' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# మియాపూర్‌లో దారుణ ఘటన

**తను కోరుకున్న యువతి మరొకరితో పెళ్లి**

**కోపంతో యువతిపై కత్తితో దాడి**


**హైదరాబాద్,మార్చి21:** మియాపూర్‌లో దారుణం చోటుచేసుకుంది. తనని కాదని వేరే వ్యక్తిని పెళ్లి చేసుకుందన్న కోపంతో ఓ యువకుడు మహిళపై కత్తితో దాడి చేశాడు. తండ్రి, స్నేహితుడితో మహిళ ఇంటికి వెళ్లి మరీ ఈ ఘోరానికి ఒడిగట్టాడు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. కాకినాడకు చెందిన 25 ఏళ్ల నూకరత్నం అనే మహిళ కొన్నేళ్ల క్రితం భర్తను కోల్పోయింది. ప్రస్తుతం తన ఇద్దరు కూతుళ్లతో కలిసి మియాపూర్‌లోని రెడ్డి కాలనీలో నివసిస్తోంది. స్థానికంగా హౌస్ కీపింగ్ పని చేస్తూ జీవిస్తోంది. కొంత కాలం క్రితం ఆమెకు ప్రసాద్ అనే వ్యక్తితో పరిచయం అయింది. ఇద్దరూ ఫిబ్రవరి 20వ తేదీన పెళ్లి చేసుకున్నారు. అయితే, వీరి పెళ్లి ఆలీషా అలియాస్ పాండు అనే యువకుడికి నచ్చలేదు. నూకరత్నం హౌస్ కీపింగ్ చేస్తున్న చోట పాండు వంటవాడిగా పని చేస్తున్నాడు. అతడు నూకరత్నంను ఇష్టపడ్డాడు. పెళ్లి కూడా చేసుకోవాలని అనుకున్నాడు. ఇంతలోనే నూకరత్నం.. ప్రసాద్‌ను పెళ్లి చేసుకుంది. దీంతో పాండు తట్టుకోలేకపోయాడు. ఈ నెల 19వ తేదీన తండ్రి లాలూ, స్నేహితుడు జాన్‌లతో కలిసి నూకరత్నం ఇంటికి వెళ్లాడు. ఆమెను తనతో పాటు రమ్మని అడిగాడు. ఇందుకు నూకరత్నం ఒప్పుకోలేదు. మె తన మాట వినకపోవటంతో పాండు ఆగ్రహానికి గురయ్యాడు. వెంట తెచ్చుకున్న కత్తితో ఆమెపై దాడి చేశాడు. పాండు కత్తి దాడిలో నూకరత్నం తీవ్రంగా గాయపడింది. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే ఆమెను గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దాడికి పాల్పడ్డ పాండుతో పాటు అతడి తండ్రి లాలూను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.




సంపాదకీయం

# రుణ విముక్తి చర్యలను పట్టించుకోని బడ్జెట్

దాదాపు రెండున్నరేళ్లు కావస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏం గొప్ప పనులు చేశారంటే ఏమీ లేదు. ఉన్న అప్పులకు మిత్తీలు కట్టడం, కొత్తగా అప్పులు తేవడం తప్ప, తెలంగాణను రుణం నుంచి విముక్తి చేసే ఆలోచన ఒక్కటీ కానరాలేదు. కెసిఆర్‌ను మించి అప్పులు చేస్తూ పోతే మరో వంద ఏళ్లయినా అప్పులు తీరవు. దీనిపై ఆలోచన, ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రసంగాలు సాగుతున్నాయి. మేము ఎంచుకున్న లక్ష్యాల వైపు అడుగులు వేయడంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నాం. ఈ రెండేళ్లలోనే రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తీసుకురాగలిగాం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వచ్చిన సొమ్మును, తిరిగి వారి అభ్యున్నతి కోసమే వెచ్చిస్తున్నాం ఆర్థిక మంత్రిగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క గొప్పగా చెప్పుకున్నారు. కానీ డబ్బు ఆదా చేయడం, వృధా చేయకుండా ఉండేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఎక్కడా ప్రస్తావించలేదు. ఎక్కడ వృధా అవుతుందో కూడా గుర్తించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. గ్రామాలను స్వయం సమృద్ధి దిశగా ప్రోత్సహించే ప్రయత్నం జరగడం లేదు. ఎంపిలు, ఎమ్మెల్యేలకు డబుల్ పెన్షన్లు, లక్షల్లో జీతాలు ఎందుకో చెప్పడం లేదు. కిలో రూపాయి బియ్యం వృధాను అరికట్టడం లేదు. పెన్షన్ల వృధాను గుర్తించడం లేదు. ఇవన్నీ కట్టడి చేస్తే కొంతయినా మిగులుబాటు ఉంటుంది. ఇకపోతే కేవలం సంక్షేమం తప్ప అభివృద్ధి జరగడం లేదు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా, వాటిని పట్టించుకోవడం లేదు. వెలుగుమట్లలో పేదల ఇళ్లు కూల్చిన ఘనత వీరిది. వేల ఎకరాల దేవాదాయ భూములు అన్యాక్రాంతం అయి, దేవాలయాలు పాడుబడ్డా పట్టింపు లేదు. ఉత్సవాలు నిర్వహించుకోవడం తప్ప దేవాదాయశాఖ మంత్రికి ఏ భూమి ఎక్కడ ఉందో లేదో తెలియదు. రోడ్లు ఎలా ఉన్నాయో రోడ్లు భవనాల శాఖ మంత్రికి తెలియదు. ప్రభుత్వమంటే పంచి పెట్టడం కాదు. ఆదాయాన్ని ఆదా చేయాలి. అప్పులు లేకుండా చేయాలి. అలా కాకుండా సంక్షేమాల పేరుతో దుబారా చేయడం వల్ల అభివృద్ధి ఆగిపోతోంది. తొమ్మిది సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్యసేవలకు, జీవన భద్రతకు కట్టుబడి ఉన్నట్లు బడ్జెట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ఇది కేవలం రేషన్ కార్డులు ఉన్నవారికే అని చెప్పకనే చెప్పారు. రేషన్ కార్డుల్లో బోగస్ ఎత్తివేస్తే అనేకమంది పేదలకు లబ్ది చేకూరుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని బడ్జెట్‌లో ప్రకటించారు. ఇది ఎవరికన్నది స్పష్టత లేదు. అన్ని కుటుంబాలకు వర్తిస్తుందా అన్నది చెప్పాలి. ఇకపోతే ఆసుపత్రులు కునారిల్లుతున్నాయి. వాటిని పటిష్టం చేయాల్సి ఉన్నా గత రెండేళ్లుగా ఎలాంటి ప్రయత్నం జరగలేదు. హాస్టళ్లునరక కూపాలుగా ఉన్నా వాటిని ఉద్ధరించలేదు. ఉన్న స్కూళ్లను సంస్కరించడం లేదు. కానీ కొత్తగా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లకు ఏకంగా రూ. 5 వేల కోట్లు కేటాయించింది. పేదలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారి జీవితాల్లో అక్షర వెలుగులు నింపాలన్న లక్ష్యం మంచిదే. కానీ ఉన్న స్కూళ్లను బాగుచేసి, అధ్యాపకులను భర్తీ చేస్తే మంచిది. ఇకపోతే మూసీ కాలుష్యం నుంచి రాజధానివాసులకు విముక్తి కల్పించాలనే సంకల్పం ఆహ్వానించదగ్గదే. గత బడ్జెట్ అంచనాలకన్నా అదనంగా పెంచిన రూ.43 వేల కోట్ల బడ్జెట్ ఆదాయ అంచనాలలో ఏ పద్దు కింద ఎంత పెరుగుతుందనేది రాష్ట్ర ప్రభుత్వం ఉజ్జాయింపుగా తెలిపింది. పన్నులద్వారా రూ.14 వేల కోట్లు, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లలో రూ.13 వేల కోట్లు, పన్నేతర ఆదాయం రూ.6,412 కోట్లు, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా కింద రూ.3,710 కోట్లు, కొత్త రుణాలు రూ.5,325 కోట్లు అదనంగా వస్తాయని ప్రభుత్వం వివరించింది. ఈ అంచనాల ప్రకారమే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు పెంచింది. కానీ ఆదాయం అదనంగా పెరుగుతుందని పెట్టుకున్న లక్ష్యాల్లో అన్నీ నెరవేరతాయా అనేది ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు వచ్చే ఏడాది అదనంగా రూ.13 వేల కోట్లు పెరుగుతాయని తెలిపింది. కానీ గత కొన్నేళ్లుగా ఈ పద్దు కింద కేంద్రం నుంచి బడ్జెట్‌లో పెట్టుకున్న అంచనా ప్రకారం నిధులు రాలేదు. కేంద్ర గ్రాంట్లుగా రూ.22,782.50 కోట్లు వస్తాయని గత బడ్జెట్‌లో అంచనా వేస్తే రూ.11,161 కోట్లే వచ్చినట్లు సవరణ పద్దు వివరించింది. రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న మొత్తం ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు, పాత బాకీలపై వడ్డీలు, అసలు సొమ్ము కిస్తీల చెల్లింపులు, రెవెన్యూ ఖర్చులతో పోతున్నందున సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు కొత్తగా తీసుకునే రుణాలే కీలకంగా మారనున్నాయి. ప్రస్తుత ఏడాదిలో బహిరంగ మార్కెట్ నుంచి రూ.64,539 కోట్ల కొత్త రుణాలు తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నా రూ.67,539 కోట్లను సేకరించారు. ఇక వచ్చే ఏడాదికి బహిరంగ మార్కెట్ నుంచి రూ.73,383 కోట్లు, ఇతర మార్గాల్లో మరికొన్నికలిపి మొత్తం రూ.82,870 కోట్ల కొత్త రుణాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలతో ఆర్థిక అస్థిరత నెలకొన్న తరుణంలో అందుకు అనుగుణంగా కూడా ఆలోచన చేయకపోవడం గమనార్హం. ఎప్పటికైనా ఉచిత పథకాలు తగ్గించుకోవడం, ఖర్చులు తగ్గించుకోవడం చేయనంత వరకు బడ్జెట్ కేటాయింపులు ఘనంగానే ఉంటాయి. ఆయరణలో దెబంతింటాయి.



# తీవ్ర రూపం దాలుస్తోన్న ఇరాన్ యుద్ధం

- దాడులను తీవ్రతరం చేసిన ఇరాన్
- హిందూ మహాసముద్రం పైకి బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం



**టెహ్రాన్, మార్చి 21:** రోజురోజుకూ ఇరాన్ యుద్ధం తీవ్రరూపం దాల్చుతోంది. ఈ క్రమంలోనే హిందూ మహాసముద్రం పైకి ఇరాన్ రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఇలా ఇరాన్ తన దాడులను తీవ్రతరం చేసినట్టు తెలుస్తోంది. ఏకంగా 4 వేల కిలోమీటర్ల దూరంలోని యూఎస్, యూకేల సంయుక్త సైనిక స్థావరమే లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణుల ను ప్రయోగించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. హిందూ మహాసముద్రంలోని డియేగో గార్సియా దీవిలోగల సైనిక స్థావరంపై ఇరాన్ ఈ మిసైల్స్‌ను ప్రయోగించిందని సమాచారం. చాగోస్ ద్వీపసముదాయంలో ఇదొక భాగం. మీడియా కథనాల ప్రకారం, ఇరాన్ ప్రయోగించిన తొలి మిసైల్ మార్గమధ్యంలోనే విఫలమైంది. మరో మిసైల్‌పై ఒక అమెరికా యుద్ధ నౌక క్షిపణి విధ్వంసక రాకెట్‌ను ప్రయోగించింది. ఈ దాడిలో రెండో మిసైల్ ధ్వంసమైందా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఈ వార్తలపై అమెరికా ఇంకా స్పందించ లేదు. ఇప్పటివరకూ ఇరాన్ మిసైల్ దాడులు పశ్చిమాసియాకే పరిమితమయ్యాయి. తాజాగా హిందూ మహాసముద్రంలోని దీవిని ఇరాన్ టా÷-గ్గ÷ట్ చేసిందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. ఇదే నిజమైతే ఐరోపా ఖండంలోని పలు యూఎస్ సైనిక స్థావరాలు ఇరాన్ దాడుల పరిధిలోకి వచ్చినట్టు అవుతుందని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. ఇటీవల శ్రీలంకకు దక్షిణాన హిందూ మహాసముద్ర జలాల్లో ఒక ఇరాన్ యుద్ధ నౌకను అమెరికా సబ్‌మెరైన్ ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. టార్పిడో ప్రయోగంతో తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్ నౌక నీట మునిగిపోయింది. ఈ ఘటనలో సుమారు 85 మంది మరణించారు. భారత్‌లో జరిగిన మిలన్-2026 నావికాదళ విన్యాసాల్లో పాల్గొన్న ఇరాన్ నౌక తిరిగి వెళుతున్న సమయంలో అమెరికా దాడి చేసింది. ఇరాన్ నావికా దళాన్ని నిర్వీర్యం చేయడం తమ ప్రాథమిక లక్ష్యాల్లో ఒకటని అమెరికా అప్పట్లో పేర్కొంది. అయితే ఈ క్షిపణులను ఎప్పుడు ప్రయోగించారన్న దానిపై స్పష్టత లేదు. డిగో గార్సియా హిందూ మహాసముద్రంలో యూఎస్-యూకేకు ఉన్న వ్యూహాత్మక సైనిక స్థావరం. హిందూ మహాసముద్రంలో 60 దీవుల సముదాయం చాగోస్. అందులో అతిపెద్దదే డిగో గార్సియా. ఆఫ్రికా, పశ్చిమాసియాలోని కార్యకలాపాల కోసం అమెరికా దీనిని ప్రధానంగా వినియోగిస్తోంది. ఇదిలాఉంటే.. హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు, ఇరాన్‌కు చెందిన ఖర్గ్ ఐలాండ్‌ను ఆక్రమించే అవకాశాలను అమెరికా పరిశీలిస్తోందని వార్తలు వస్తున్నాయి. ఆ క్రమంలోనే పశ్చిమాసియాలో మరో మూడు యుద్ధనౌకలను మోహరించేందుకు అమెరికా సిద్ధమైంది. యూఎస్ఎస్ బాక్సర్, మరో రెండు యుద్ధనౌకలు దాదాపు 2,500 మంది నౌకాదళ సిబ్బందితో పశ్చిమాసియా దిశగా వెళుతున్నట్లు అమెరికా అధికారి ఒకరు శుక్రవారం వెల్లడించిన సంగతి తెలిసిందే. అగ్రరాజ్యానికి చెందిన యాంఫిబియస్ అసాల్ట్ షిప్ యూఎస్ఎస్ ట్రిపోలీ పశ్చిమాసియా వైపు కదులుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల వేళ..ఈ క్షిపణుల ప్రయోగం గురించి వెలుగులోకి వచ్చింది. తమవద్ద క్షిపణుల పరిధి 2000 కి.మీ. వరకు ఉంటుందని ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి వెల్లడించారు. కానీ చెప్పిన దానికంటే ఇరాన్ వద్ద ఉన్న మిస్సైళ్ల పరిధి చాలా ఎక్కువే ఉండొచ్చని తాజా ఘటన వెల్లడి చేస్తోంది.

# యుద్ధం విరమించే ఆలోచనలో ఉన్నాం

- ఇరాన్‌పై యుద్ధంలో తుది దశకు చేరుకున్నాం
- సైనిక చర్యలను తగ్గించే విషయం పరిశీలిస్తున్నాం
- ట్రూత్ సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్
- ఇరాన్ చమురు అమ్మకాలపై ఆంక్షలు ఎత్తివేత



**వాషింగ్టన్, మార్చి 21:** యుద్ధంపై ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత మొదలయ్యింది. ఆయిల్ , గ్యాస్ నిల్వలు తగ్గడం, రవాణ ఆగిపోవడంతో ప్రపంచ దేశాల ఆర్థిక స్థితి పై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలో యుద్ధం ఆగాలని అంతా కోరుకుంటున్నారు. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధ జ్వాలలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో ఇరాన్‌తో యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌పై సైనిక చర్యను క్రమంగా తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అయితే, కాల్పుల విరమణకు మాత్రం తాను సిద్ధంగా లేనని పేర్కొనడం గమనార్హం. ఇరాన్‌పై సాధించిన సైనిక విజయాలను వివరిస్తూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్టు పెట్టారు. ఇరాన్‌పై మా లక్ష్యాలను చేరుకోవడానికి చాలా దగ్గరగా ఉన్నామన్నారు. మా సైనిక చర్యను ముగించే విషయంపై ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆ దేశ క్షిపణి సామర్థ్యాలను, వైమానిక, నావికా వ్యవస్థలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆ దేశం మరోసారి అణ్వాయుధాలను తయారుచేయకుండా అమెరికా చూసుకుంటుందన్నారు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే.. తాము తగినవిధంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఇక, అమెరికా దాని మిత్ర దేశాలకు భద్రత కల్పించిందని ట్రంప్ అన్నారు. 'ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ సహా పశ్చిమాసియాలోని మిత్ర దేశాలకు అత్యున్నత స్థాయిలో రక్షణ కల్పిస్తున్నాం' అని రాసుకొచ్చారు. ఈ సందర్భంగా హర్మూజ్ జలసంధి గురించి కూడా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. దీనిపై ఆధారపడిన దేశాలు నౌకల సురక్షిత ప్రయాణానికి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా రక్షణ కల్పించదని స్పష్టం చేశారు. ఒకవేళ తమ సాయం కోరితే.. సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇరాన్ ముప్పు తొలగిపోయిన తర్వాత ఆ అవసరం ఉండదన్నారు. ఇకపోతే యుద్ధం నేపథ్యంలో ఇంధన సరఫరాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురుపై ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ దేశ చమురు అమ్మకాలకు 30 రోజుల మినహాయింపు జారీ చేసింది. అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఈ విషయాన్ని ప్రకటించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు సరఫరాను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ తాత్కాలిక చర్యతో 14 కోట్ల బ్యారెళ్ల ఇరాన్ చమురు ప్రపంచ మార్కెట్లలోకి వస్తుందన్నారు. ఇప్పటికే సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురు విక్రయించ డానికి మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయని స్పష్టంచేశారు. అమెరికా మినహాయింపులపై ఇరాన్ స్పందించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లకు సరఫరా చేసేందుకు తమ వద్ద అదనపు ముడి చమురు లేదని టెహ్రాన్ తెలిపింది. ఈ మేరకు ఇరాన్ ఇంధన మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. చమురు సరఫరాపై ఆందోళనలు తగ్గించేందుకే యూఎస్ ఇలాంటి ప్రకటన చేసిందన్నారు.

# దాడులతో దద్దరిల్లుతో పశ్చిమాసియా

- ఇరాన్ అణు కేంద్రంపై వైమానిక దాడులు
- నష్టం లేదని తెలిపిన ఇరాన్
- అంతర్జాతీయ ఉల్లంఘనేనని ఆరోపణ

**టెహ్రాన్, మార్చి 21:** దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. తాజాగా ఇరాన్‌లోని నతాంజ్ అణు శుద్ధి కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ మరోసారి దాడులకు పాల్పడినట్టు స్థానిక మీడియా సంస్థ తస్నిమ్ తెలిపింది. యుద్ధం ప్రారంభమైన తర్వాత నతాంజ్ అణు క్షేత్రంపై దాడులు చేయడం ఇది రెండోసారి. నతాంజ్ అణు క్షేత్రంపై అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడ్డాయని, అయితే రేడియోధార్మిక పదార్థాల లీకేజీ జరగలేదని, పరిసర ప్రాంతాల ప్రజలకు ఎలాంటి సమస్యా లేదని తెలిపింది నతాంజ్ క్షేత్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడులను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. అమెరికా, ఇజ్రాయెల్ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం, ఇతర అణు భద్రత నిబంధనలు, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించాయని పేర్కొంది. నేరపూరిత చర్యల్లో భాగంగానే నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడులు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. యుద్ధం ప్రారంభమైన మొదటి వారంలోనే నతాంజ్ అణు కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు దిగిన సంగతి తెలిసిందే .తాము జరిపిన దాడుల్లో ఇరాన్‌కు భారీ నష్టం వాటిల్లిందని, ఇక ఆ దేశానికి యురేనియం శుద్ధి, బాలిస్టిక్ క్షిపణుల తయారీ సామర్థ్యం లేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు ప్రకటించారు. నెతన్యాహు ప్రకటించిన కొద్ది గంటల్లోనే నతాంజ్ అణు కేంద్రంపై దాడులు జరగడం గమనార్హం. నతాంజ్ అణు కేంద్రం టెహ్రాన్‌కు దాదాపు 220 కిలోమీటర్ల దూరంలో ఉంది.

# యూఎన్ఐ న్యూస్ ఏజెన్సీ ఆఫీసు సీజ్

- 50 మంది జర్నలిస్టుల గెంటివేత
- హైకోర్టు ఆదేశాలతో కేంద్రం నిర్ణయం



**న్యూఢిల్లీ, మార్చి 21:** దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా వార్తా ఏజెన్సీ యుఎన్ఐ ఆఫీసును శుక్రవారం రాత్రి మూసివేశారు. పారామిలిటరీ దళాలు, ఢిల్లీ పోలీసులు సంయుక్తంగా ఆ ఆఫీసుపై దాడి చేశాయి. సుమారు 50 మంది జర్నలిస్టులను ఆ ఆఫీసు నుంచి బయటకు గెంటివేశారు. భూ వివాదం నేపథ్యంలో కోర్టు ఆదేశాల ప్రకారం రఫీ మార్గ్‌లో ఉన్న యూఎన్ఐ ఆఫీసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం లాండ్ అండ్ డెవలప్మెంట్ ఆఫీసర్లకు రక్షణ కల్పించేందుకు యూఎన్ఐ సిబ్బందిని ఖాళీ చేయించినట్లు డిప్యూటీ కమిషనర్ సచిన్ శర్మ తెలిపారు. అయితే తమకు ఎటువంటి నోటీసు ఇవ్వలేదని యూఎన్ఐ తన ప్రకటనలో తెలిపింది. బలవంతంగా ఆఫీసును ఖాళీ చేయించినట్లు ఆ సంస్థ ఆరోపించింది. కొందరు ఉద్యోగులను ఈడ్చుకెళ్లారని యూఎన్ఐ పేర్కొన్నది. న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన భూకేటాయింపును రద్దు చేయడంతో శుక్రవారం రాత్రి పోలీసుల యూఎన్ఐ ఆఫీసును సీజ్ చేశారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో యూఎన్ఐ ఆఫీసును ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రభుత్వ చర్య పత్రికా స్వేచ్ఛపై దాడిగా యూఎన్ఐ పేర్కొన్నది. నాలుగు దశాబ్దాల క్రితం కేటాయించిన భూమిపై ఏజెన్సీ ఇంత వరకు నిర్మాణం చేపట్టలేదని హైకోర్టు తన తీర్పులో పేర్కొన్నది. 1979 భూ కేటాయింపు చట్టం ప్రకారం భూమి తీసుకున్న రెండేళ్లలోనే నిర్మాణాన్ని చేపట్టాలి, కానీ యూఎన్ఐ ఆ పనిచేయలేదని హైకోర్టు వెల్లడించింది.

# తిరుమలలో ఆహార పరీక్షా కేంద్రం

## ఫుడ్ ల్యాబ్‌ను ప్రారంభించిన చంద్రబాబు

**తిరుమల, మార్చి 21:** తిరుమలలోని పిండి మర ప్రాంతంలో నూతనంగా నిర్మించిన 'వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్' ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో టీటీడీ ఈ ల్యాబ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. సుమారు రూ.25 కోట్ల ఖర్చుతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా దీనిని తీర్చిదిద్దారు. సుమారు 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో, రెండు అంతస్తుల్లో ఈ ల్యాబ్‌ను నిర్మించారు. ల్యాబ్‌లో సుమారు 50 రకాల అత్యాధునిక యంత్రాలను అమర్చారు, ఇవి ఆహార పదార్థాల్లోని అతి సూక్ష్మమైన లోపాలు కూడా గుర్తించగలవు. భక్తులకు అందించే అన్నప్రసాదాలు , లడ్డూ ప్రసాదాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, టీటీడీ చైర్మన్, ఈవోతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భక్తుల భద్రత, సౌకర్యాల పర్యవేక్షణ కోసం తిరుమలలో ఏర్పాటు చేసిన 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్' ప్రాధాన్యతను సీఎం వివరించారు. పారిశుద్ధ్యం నుంచి భద్రత వరకు ప్రతి అంశాన్ని ఈ వ్యవస్థ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు.



# శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు కుటుంబం

**ఘనంగా స్వాగతించి, వేదాశీర్వచనం చేసిన పండితులు**

**వెంగమాంబ అన్నసత్రంలో భక్తులకు ఆహారం వడ్డింపు**

**ఏఐ ద్వారా దర్శనం సులువు చేసే చర్యలు**

**భక్తులను నేరుగా కలుసుకుని చర్చించి చంద్రబాబు**

**తిరుమల, మార్చి 21:** సీఎం చంద్రబాబు కుటుంబం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. మనవడు దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా శ్రీవారి సేవలో చంద్రబాబు కుటుంబం పాల్గొంది. ఆలయ మహాద్వారం వద్ద వారికి ఈవో, అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనాలు ఇచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు చంద్రబాబు కుటుంబం స్వయంగా వడ్డించింది. దేవాన్ష్ పేరుతో ఒక్క రోజు అన్నదాన వితరణకు రూ.44 లక్షల విరాళం అందించారు. వెంగమాంబ సత్రం నుంచి పద్మావతి వసతిగృహానికి వెళ్తూ సీఎం మధ్యలో ఆగారు. లేపాక్షి కూడలిలో భక్తులతో మాట్లాడారు. ఓ చిన్నారిని ఎత్తుకుని ముద్దాడారు. భక్తుల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. అనంతరం తిరుమలలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. తితిదే ఆలయాలను అత్యంత ఆధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా.. ముందస్తుగా గుర్తించి వెంటనే పరిష్కారం చూపే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించిన సమయం నుంచి.. శ్రీవారి దర్శనం పూర్తి చేసి తిరుగు ప్రయాణం అయ్యే వరకు.. వారికి అందుతున్న సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమలలో సామాన్య భక్తుడిలా మారిపోయారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆయన తన కాన్వాయ్‌ను పక్కన పెట్టి, తిరుమల వీధుల్లో కాలినడకన తిరుగుతూ భక్తులతో ముఖాముఖి మాట్లాడారు. భక్తుల కష్టసుఖాలను, టీటీడీ అందిస్తున్న సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తిరుమల ప్రసాదం విశిష్ఠతను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రాధాన్యతని భక్తులతో అన్నారు. గతంతో పోలిస్తే లడ్డూ నాణ్యత, రుచి చాలా బాగుందని భక్తులు ముఖ్యమంత్రికి వివరించారు. దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని మరింత తగ్గించేలా చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు ఈ సందర్భంగా సీఎంను కోరారు. భక్తుల విజ్ఞప్తిపై స్పందించిన చంద్రబాబు, శ్రీవారి దర్శనాన్ని మరింత సులభతరం చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను వినియోగించబోతున్నామని వెల్లడించారు. టెక్నాలజీ సాయంతో క్యూ లైన్ల నిర్వహణను క్రమబద్ధీకరించి, భక్తులకు తక్కువ సమయంలోనే స్వామివారి దర్శనం కలిగేలా టీటీడీ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. మరోవైపు.. తిరుమల పర్యటనను ముగించుకొని రోడ్డు మార్గాన మంత్రి లోకేష్, భువనేశ్వరి, దేవాన్ష్ రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరారు.





# ఆధ్యాత్మిక కేంద్రాలుగా టీటీడీ ఆలయాలు

**తిరుమల, మార్చి 21:** తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని ఆలయాలను అత్యంత అధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టీటీడీ బోర్డు సభ్యులకు సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు అత్యాధునిక సీసీ కెమెరాలు, ఫేస్ రికగ్నిషన్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తిరుమలలో ఇప్పటికే ఈ వ్యవస్థను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. తిరుమలలో భవిష్యత్తులోనూ కాలుష్యానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమలలో పర్య టించిన సీఎం.. శనివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో బోర్డు సభ్యులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదన్నారు. ముందస్తుగానే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా వ్యవస్థను మ రింత బలోపేతం చేయాలన్నారు. భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించిన సమయం నుంచి శ్రీవారి దర్శనం పూర్తి చేసుకొని తిరుగుప్రయాణం అయ్యే వరకు వారికి అం దుతున్న సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. మరిన్ని ఆలయాల నిర్మాణం ద్వారా భక్తి భావాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం పేర్కొన్నారు. అన్నదానం, ప్రాణదాన టస్టు సేవలు విజయవంతంగా కొనసాగుతున్నా యని, ప్రాణదానం ట్రస్టు సేవలను విస్తరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సీఎం సూచించారు. శ్రీవారి సేవలో పాల్గొనే సేవకులకు వారి నైపుణ్యానికి తగ్గట్టుగా శిక్షణ ఇచ్చి, వారి సేవలను తితిదే పరిధిలోని అన్ని ఆలయాల్లో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తితిదేలో అమలు చేస్తున్న విధానాలు దేశంలోని ఇతర ఆల యాలకు మార్గదర్శకాలుగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ద్వారా క్యూలైన్ మేనేజ్‌మెంట్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

# కోతుల దాడిలో వృద్ధురాలు మృతి

**కాకినాడ, మార్చి 21:** కోతుల మూక దాడిలో ఓ వృద్ధురాలు మృతి చెందింది. ఈ ఘటన కాకినాడ జిల్లాలోని ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెంలో చోటు చేసుకుంది. గ్రామ శివారులో జీడిమామిడి తోటను ఆనుకుని ఉన్న ఇంట్లో దానబోయిన చిన్నబుల్లి (68) నివాసం ఉంటున్నారు. గేదెకు నీరు పెట్టేందుకు వెళ్లగా అక్కడ ఉన్న కోతులు ఒక్కసారిగా దాడి చేశాయి. 20కి పైగా కోతులు ఒక్కసారిగా మీదపడి దాడి చేయడంతో తప్పించుకునే వీలు లేకుండా పోయింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆమె.. అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. చిన్నబుల్లి తనకు ఉన్న 3 ఎకరాల తోటలో తన కుమార్తె కుటుంబంతో కలిసి అక్కడే నివాసం ఉంటోంది. ఈ ప్రాంతంలో కోతుల దాడిలో గాయపడిన ఘటనలు చాలా జరిగాయని.. అయితే ప్రాణాలు కోల్పోవడం ఇదే మొదటిసారని గ్రామస్థులు వాపోయారు.

# పశు పోషకులకు ఊరట

మొదటి పేజీ తరువాయి


ఈ ఫారాలకు భవన అనుమతి/లైసెన్స్ రుసుమును గ్రామ పంచాయతీల్లో వసూలు చేసే రుసుముకు సమానంగా నిర్ణయించినట్లు తెలిపారు. నిర్ణయం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పశుపోషణపై ఆధారపడిన రైతులు, చిన్న వ్యవసాయదారులకు ఆర్థిక భారం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని మంత్రి చెప్పుకొచ్చారు. ఈ నిర్ణయంతో మరింత మందికి స్వయం ఉపాధి, సమృద్ధి లభిస్తుందని వెల్లడించారు. గత జూన్‌లో జరిగిన సీఎం కాంక్లేవ్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# ఫుడ్ సేఫ్టీలో అత్యాధునిక పరిశోధన శాల

**అక్రిడిటేషన్ వచ్చాక పూర్తిస్థాయి పరీక్షలు**

**వెల్లడించిన ఏపీ మంత్రి సత్యకుమార్**

**తిరుమల, మార్చి 21:** కొద్దికాలం వ్యవధిలోనే తిరుమలలో ఫుడ్ సేఫ్టీ పరిశోధన శాలను ప్రారంభించామని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ పరిశోధనశాలలో అనేక పరీక్షలు చేసే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. పాలు, నెయ్యి, నూనెతో పాటు ముడి సరుకుల నాణ్యతను పరీక్షించవచ్చని చెప్పుకొచ్చారు. తిరుమలలో ప్రతిష్టాత్మకంగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ల్యాబ్‌ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని వ్యాఖ్యానించారు. గతంలో జరిగిన దురదృష్టకరమైన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని 2024లో ఎఫ్ఎస్ఎస్ఏఐతో ఏపీ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుందని తెలిపారు. విశాఖపట్నం, గుంటూరు, తిరుపతిలో స్టేట్ ఫుడ్ ల్యాబ్‌కి అదనంగా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ప్రస్తావించారు. శనివారం తిరుమలలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సత్యకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.25 కోట్లతో నిర్మించిన ఈ పరిశోధన శాలలో అత్యాధునిక పరికరాలు ఉన్నాయని వెల్లడించారు. ఎన్ఏబీఎల్ అక్రిడిటేషన్ వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో ఈ పరిశోధన శాల పని చేస్తోందని వివరించారు. అప్పటి వరకు అనాలిసిస్ జరుగుతునే ఉంటుందని తెలిపారు. మూడు నెలల్లో గుంటూరు, వైజాగ్‌లో పరిశోధన శాలలను ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో వివిధ ప్రాంతాల్లో 11 స్టేట్ ఫుడ్ ల్యాబ్‌లను ఆధునికీకరించామని అన్నారు. నాణ్యతలో ఎక్కడ రాజీపడ బోమని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.



# జగన్ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా

**అరసవిల్లి అభివృద్ధి పనులకు రామ్మోహన్ శ్రీకారం**



**శ్రీకాకుళం, మార్చి 21:** జగన్ హయాంలో ఏపీ ఆర్థికంగా చాలా నష్టపోయిందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో జరిగిన పొరపాట్లను తమ ప్రభుత్వంలో సరిచేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.4 కోట్లతో ఇంద్రపుష్కరిణి పున:నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. అరసవల్లి ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అరసవల్లి ఆలయంలో రూ.4 కోట్లతో మాస్టర్ ప్లాన్‌లో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. రథసప్తమి వేడుకలు రాష్ట్ర పండుగగా నిర్వహించామని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రసాదం స్కీమ్‌లో అరసవల్లి నిధులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు. రూ.4 కోట్లతో పుష్కరిణి అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని వివరించారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌ను అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్గిల్ పార్క్ అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దుకుందని రామ్మోహన్ నాయుడు

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు

**డ్రైవర్ అప్రమత్తతో ప్రయాణికులు క్షేమం**



**విజయనగరం, మార్చి 21:** జిల్లాలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. రామభద్రాపురం మండలం తారాపురం వద్ద బస్సులో నుంచి మంటలు చెలరేగాయి. దీంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. భువనేశ్వర్ నుంచి మల్కాన్‌గిరి వెళ్తుండగా వెనుక టైర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బస్సు వెనుక టైర్ పేలి మంటలు అంటుకోవడంతో అప్రమత్తమైన డ్రైవర్.. వెంటనే ప్రయాణికులను దించేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఘటన సమయంలో బస్సులో మొత్తం 42 మంది ప్రయాణికులు ఉండగా.. ఎవరికీ ఏ గాయం కాలేదు. అయితే బస్సు మాత్రం పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో ఒడిశాకు చెందిన ఒక ఎమ్మెల్యే కూడా ప్రయాణం చేస్తున్నట్లు సమాచారం. కాగా, బస్సు ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ÷ర్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఇక పోలీసులు కూడా ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ప్రయాణికులను ప్రత్యామ్నయ మార్గాల్లో గమ్యస్థానాలకు పంపించేశారు.

# నక్కపల్లి వద్ద మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీ

**విశాఖపట్టణం, మార్చి 21:** అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ఏర్పాటు కానున్న ఉక్కు కర్మాగారం కోసం సోమవారం సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కుమారస్వామిలు శంకుస్థాపన చేయనున్నారు.ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులతో కలిసి ఈనెల 23వ తేదీన భూమిపూజ చేయనున్నారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. సుమారు రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. ఇది రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద పారిశ్రామిక పెట్టుబడులలో ఒకటి. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. నక్కపల్లి, పాయకరావుపేట, చుట్టుపక్కల ప్రాంతాల యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఉక్కు కర్మాగారం వస్తే దానిపై ఆధారపడే వందలాది చిన్న తరహా పరిశ్రమలు చుట్టుపక్కల ఏర్పడతాయి. తద్వారా పరోక్ష ఉపాధి భారీగా పెరుగుతుంది. ఆర్సెలార్ మిట్టల్ - నిప్పాన్ స్టీల్ సంస్థలు ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ సంస్థలు అత్యంత ఆధునికమైన, పర్యావరణహితమైన సాంకేతికతను ఇక్కడ ఉపయోగించనున్నాయి. గత 21 నెలలుగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన పారిశ్రామిక విధానాలు, సులభతర వాణిజ్యం, వేగవంతమైన అనుమతుల వల్లే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కింది. విశాఖపట్నం పోర్టుకు సమీపంలో ఉండటంతో ముడిసరుకు రవాణా , ఎగుమతులకు ఈ ప్రాంతం వ్యూహాత్మకంగా చాలా కీలకం. ఈ ప్రాజెక్టు ఒక ఫ్యాక్టరీ మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్‌ను 'భారతదేశ ఉక్కు రాజధాని'గా మార్చే దిశగా వేసిన బలమైన అడుగని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఇలా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో గొప్ప ముందడుగు పడింది. ఏపీ పారిశ్రామిక ప్రస్థానంలో ఆర్సెలార్ మిట్టల్ - నిప్పాన్ స్టీల్ ఇండియా ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలవబోతుంది. గత 21 నెలల కూటమి ప్రభుత్వ కృషితో ఈ భారీ ప్రాజెక్టు సాకారం కాబోతోంది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ఏర్పాటు కానున్న ఈ ఉక్కు కర్మాగారం ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చేయనుంది.



## ఫరూఖ్ హుస్సేన్ కు రంజాన్ రంజాన్ శుభాకాంక్షలు



**రాయపోల్,మార్చి 21:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం సిద్దిపేటలోని మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్ నివాసంలో రంజాన్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాయపోల్ మండల సీనియర్ నాయకులు చింతకింది మంజూరు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి,రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకుని రంజాన్ పర్వదినం శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సికిందర్,స్వామి,బుచ్చన్న,ఖాజా,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు



**రాయపోల్ మార్చ్ 21:** మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలలో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున ముస్లింలు మసీదులు, ఈద్గాహ్‌లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శనివారం ఈద్‌ఉల్ ఫితర్‌ను ఆనందంగా జరుపుకున్నారు.

ప్రార్థనల అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పెద్దలు,చిన్నలు కొత్త బట్టలు ధరించి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఇళ్లలో ప్రత్యేక వంటకాలు అయిన సేమియా, శీర్ ఖుర్మా వంటి వంటలు సిద్ధం చేసి బంధుమిత్రులకు పంచారు.

## నాగర్ గూడ లో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**చేవెళ్ల మార్చి 21 ( సమయం న్యూస్) :** షాబాద్ మండలం నాగర్ గూడాలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రా న్ని నాగర్ గూడ గ్రామ సర్పంచ్ బంద స్వరూప మహేందర్ గౌడ్ ప్రారంభించారు. నిత్యం వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికులకు ఈ వేసవికాలంలో ఈ చలివేంద్రం ఎంత ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుర్రం వేణు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన: డీఎస్పీ నల్లపు లింగయ్య


- రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS ఆదేశాల మేరకు





**నారాయణపేట, మార్చి,21(సమయం న్యూస్)** నారాయణపేట జిల్లాలోని ఈద్గాలు, మసీదులు మరియు ప్రార్థన మందిరాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పోలీస్ అధికారులు, సిబ్బంది కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించరుజ్ఈ సందర్భంగా డిఎస్పీ ఎన్. లింగయ్య జిల్లా కేంద్రంలోని బువ్వమ్మ గుట్ట ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా అవసరమైన సూచనలు సిబ్బందికి ఇచ్చారు. అనంతరం అక్కడికి విచ్చేసిన ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి, సామరస్య వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కోరారు.

# మహబూబ్ గర్ జిల్లా కేంద్రంలో రంజాన్ వేడుకలు.







**మహబూబ్ నగర్ ,మార్చి 21, (సమయం న్యూస్):** నేడు పవిత్ర రంజాన్ పురస్కరించుకొని మహబూబ్నగర్ జిల్లా కేంద్రం లోని కొత్త గంజ్ మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం సోదరులను ఆత్మీయ పలకరింపు ,ఆ లింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి గారు ..... ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు. ౧+వీఖీజ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ గారు , మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ గారు, డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ గారు, మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ గారు, మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ గారు, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ బేక్కరి అనిత గారు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ గారు,



జిల్లా ఒలంపిక్స్ అధ్యక్షులు, అజూ వెంకటేష్ గారు, వినోద్ కుమార్ గారు, డిసిసి ఉపాఅధ్యక్షుడు సత్తూరు చంద్రకుమార్ గౌడ్ గారు, బెనర్ గారు ,ఫిషరీస్ చైర్మన్ గోనెల శ్రీనివాస్ గారు, సాయిబాబా గారు, కార్పొరేటర్లు మరియు ఇతర సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, పట్టణ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# దళిత జర్నలిస్టులపై దాడులు జరిగితే సహించేది లేదు

- దళిత జర్నలిస్ట్ లపై దాడుల పట్ల ఖండన
- షాబాద్ మండల పరిధిలో జర్నలిస్టులపై దాడి చేసిన వారిని రిమాండ్ కు తరలించాలి
- ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు డప్పు రామస్వామి మాదిగ
- చేవెళ్ల నియోజకవర్గం ఎంజెఎఫ్ అడహాక్ నూతన కమిటీ ఎన్నిక



**చేవేళ్ల. మార్చి 21 ( సమయం న్యూస్) :** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలో వరుసగా దళిత జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజేఎఫ్) రాష్ట్ర నాయకులు డప్పు రామస్వామి తీవ్రంగా ఖండించారు. దళిత జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ శనివారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో మాదిగ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ప్రత్యేక అత్యవసర సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ ఇలిటం బుచ్చన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డప్పు రామస్వామి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్పీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు కేసారం శంకర్ రావు మాదిగతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా డప్పు రామస్వామి మాదిగ మాట్లాడుతూ. రాష్ట్రంలో దళిత జర్నలి స్టులపై ఏక్కడ దాడులు జరిగిన సహించేది లేదన్నారు. గత నెల 25వ తేదీన షాబాద్ మండల పరిధిలో జర్నలిస్టులపై వరుస దాడులకు పాల్పడిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసిన ఇప్పటివరకు అరెస్ట్ చేసి వారిని రిమాండ్ కు తరలించకపోవటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. బాధితులకు అండగా నిలవాల్సిన పోలీసులు దోషులకు అండగా నిలుస్తూ ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేయటం ఏమిటని ఆయన పోలీసులను ప్రశ్నించారు. ఇప్పటికైనా పోలీసులు దళిత జర్నలిస్టులపై దాడి చేసిన దోషులను రిమాండ్ తరలించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో ఈ విషయంపై ఎంజేఎఫ్య ఆధ్వర్యంలో డిసిపి, ఫ్యూచర్ సిటీ కమిషనర్, జిల్లా కలెక్టర్, జాతీ హ్యూమన్ రైట్స్ కమిషన్ లకు కూడా ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఏప్రిల్ 4వ తేదీన షాబాద్ మండల కేంద్రంలో ఎంజేఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ, బహిరంగ సభకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు తరలి వచ్చి మాదిగ జర్నలిస్టుల సత్తా ఎంటో చూపుతామని ఆయన సవాల్ విసిరారు. జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్యని తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాస్వామ్యవాదులు,ప్రజాసంఘాలు, జర్నలిస్టు సంఘాలు ఈ దాడులను ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు,జర్నలిస్టులకు రక్షణ కల్పించేందుకు చట్టం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం క్యాసారం శంకర్ రావు మాదిగ మాట్లాడుతూ. దళిత జర్నలిస్టులపై ఒక పథకం ప్రకారమే దాడులకు పాల్పడ్డారని విమర్శించారు. ఈ రాష్ట్రంలో దళిత మహిళలకు, జర్నలిస్టులకు, దళితులకు రక్షణ కరువైందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని దళిత జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని రాబోయే రోజుల్లో దళిత జర్నలిస్టులకు అండగా నిలిచి ప్రత్యేకంగా పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

**ఈ క్రమంలోచేవెళ్ల నియోజకవర్గం ఎంజెఎఫ్ అడహాక్ నూతన కమిటీ ఎన్నిక ఎన్నుకోవడం జరిగింది.**

చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని 5మండలాలైన చేవెళ్ల, శంకర్పల్లి, నవాబుపేట్ మొయినాబాద్, షాబాద్ మండలాలకు చెందిన మాదిగ జర్నలిస్టులతో ఎంజెఎఫ్ అడహాక్ నూతన కమిటీ ఎన్నికైంది. ఈ నూతన కమిటీ కన్వీనర్ గా ఆశిగారి మహేష్, కో కన్వీనర్లుగా రమేష్, శంకర్పల్లి సోప్పగల సంజీవ్, నవాబుపేట్ మండలం పాండు, మొయినాబాద్ కుమార్, షాబాద్ అప్పలీ శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ జర్నలిస్టులు చంద్రశేఖర్, శేఖర్ లోకరాజు, సుదర్శన్,వెంకటేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత యాద మహాసభ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారికి ఘన సన్మానం.



**మహబూబ్ నగర్ ,మార్చి 21 ,(సమయం న్యూస్),:** మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యేన్నం శ్రీనివాస్ రెడ్డి గారు ప్రభుత్వ విప్ గా ఎంపిక కావడం వల్ల జిల్లా వ్యాప్తంగా ఆనంద ఉత్సవాలు వెలువిరు-స్తున్నాయి ఈ సంతోషకర సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అఖిలభారత యాదవ సంఘం నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే గారిని గజమాలతో ఘనంగా సత్కరించారు. పూల హారాలతో ,శాలువలతో ఆయనకు అభినందనలు తెలియజేసారు. ప్రభుత్వ విప్ గా నియామకం కావడం . జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాదవ మహాసభ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే గారు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను గుర్తించి, పరిష్కరించడంలో ముందుండే నాయకుడిగా కొనియాడారు. ఆయనకు వచ్చిన ప్రభుత్వ విప్ పదవి ఆయనకు ప్రజల పట్ల ఉన్న నిబద్ధత ,కృషికి లభించిన గుర్తింపు అని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఆయన ప్రజల కోసం మరింత శక్తివంతంగా పనిచేసి మహబూబ్నగర్ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం విప్ గా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. మహబూబ్నగర్ అభివృద్ధి తన లక్ష్యమని. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట నరసయ్య గారు, మూడ (ఎబఋ) చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ గారు, నాయకులు శాంతన్న యాదవ్, సాయిలు యాదవ్ పెద్ద గొల్ల నరసింహులు యాదవ్, భాను ప్రసాద్ యాదవ్,గోవిందు యాదవ్, రామకృష్ణ యాదవ్, నరసింహా యాదవ్, రమేష్ యాదవ్,మల్లేష్ ,టైగర్ మల్లేష్, కోదూరు కృష్ణయ్య, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు అలాగే యాదవ మహాసభ సభ్యులు, అబిమానులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో - రైతు ఉత్సవాలు

- పెద్ద సంఖ్య లో రైతులు పాల్గొనాలి



**మెదక్ మార్చి21( సమయం న్యూస్).:** మెదక్ జిల్లా పరిధిలోని 21 మండలాలకు చెందిన 2,650 మంది రైతులను 53 బస్సుల ద్వారా నర్మెట్ట గ్రామానికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన రైతు ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. మొదటి రోజు అనగా 20-03-2026 నాడు మెదక్ జిల్లా పరిధిలోని 10 మండలాలకు చెందిన 500 మంది రైతులను 10 బస్సుల ద్వారా తరలించి, అలాగే 21-03-2026 నాడు మరొక 10 మండలాలకు చెందిన 500 మంది రైతులను నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో సిద్దిపేట జిల్లాలో నిర్వహిస్తున్న రైతు ఉత్సవాలకు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ మరియు అనుబంధ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలతో సాంకేతిక చర్చలు జరిపి, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పొందారు. అదేవిధంగా, ఉత్తమ రైతుల అనుభవాలను తెలుసుకొని తమ వ్యవసాయంలో అమలు చేయదగిన పద్ధతులను గ్రహించినట్లు వివరించారుఅలాగే, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ మరియు అనుబంధ శాఖలకు చెందిన అధునాతన సాంకేతిక ప్రదర్శన స్టాళ్లను సందర్శించి, కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకుంటున్నారని చెప్పారు. రేపు అనగా 22-03-2026 నాడు గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం మరియు ఆయిల్ ఫామ్ రిఫైనరీ శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుతుంది. అనితెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు మెదక్ జిల్లా పరిధిలోని 21 మండలాలకు చెందిన 2,650 మంది రైతులను 53 బస్సుల ద్వారా నర్మెట్ట గ్రామానికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

# మహిళల అభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి ద్వారా కృషి

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



**మంచిర్యాల మార్చి 21,( సమయం న్యూస్) :** రాష్ట్రంలోని మండల అభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శనివారం జిల్లాలోనిచెన్నూర్ మండల కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ఒక్కొక్క కుట్టు మిషన్ 12 వేల రూపాయల విలువతో 360 మంది మైనారిటీ మహిళలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. లబ్ధిదారులకు తగు శిక్షణ ఇప్పించి తదనంతరం పని కల్పించడం జరుగుతుందని, ప్రభుత్వం అందించిన కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని, ఇందిరా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, ఇతర అనేక వ్యాపారాలలో భాగస్వామ్యంకల్పించి అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో సి సిరహదారులు, మురుగు కాలువల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టి ప్రజా ప్రయోజనకరమైన కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని అంగరాజుపల్లిలో 6 లక్షల రూపాయల వ్యయంతో సి సి రహదారుల నిర్మాణం, కుమ్మరికుంటలో 1 కోటి 87 లక్షల రూపాయలతో పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా మందమర్రి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయలు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 40 కోట్ల రూపాయలు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయలతో అమృత్ పథకం కింద పనులు చేపట్టి, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 60 కిలోమీటర్ల మేర పైప్ లైన్ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నీటి సమస్య పరిష్కారం దిశగా 45 కోట్ల రూపాయల ప్రాజెక్టు మంజూరు చేసి భవిష్యత్తులో 15 సంవత్సరాల వరకు నీటి సమస్య లేకుండా కృషి చేస్తున్నామని, పర్యాటక రంగ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధి చర్యలలో భాగంగా డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధులను వినియోగించి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల స్వయం ఉపాధికి ప్రోత్సహిస్తూ అవసరమైన తర్ఫీదు అందిస్తుందని తెలిపారు. కుట్టు మిషన్లు పొందిన లబ్ధిదారులకు మున్సిపల్ పరిధిలో తగు శిక్షణ అందించి పని కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అమృత్ పథకం ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్ అందించి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా చెన్నూర్ పట్టణంలోని గర్రె కాలనీ, మార్కెట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంతాలలో 3 నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈ ట్యాంకుల ద్వారా ఇంటింటికి సుద్ధమైన త్రాగునీటిని అందించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. మండలంలోని చెరువులు, కుంటలు ఇతర నీటి వనరులను అభివృద్ధి చేసి శుద్ధం చేసిన నీటిని కొరత లేకుండా అందించే దిశగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. చెరువుల సుందరీకరణలో భాగంగా వాకింగ్ ట్రాక్, చెరువుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, చెరువులను శుభ్రం చేయడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంపొందించి నీటి లభ్యత గా కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. అంతకు ముందు మందమర్రి మండల కేంద్రంలోని విద్యానగర్, సి ఈ ఆర్ క్లబ్ సమీపంలోని ఈద్గాలలో ముస్లిం సోదరులతో కలిసి రాష్ట్ర మంత్రి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. మానవత్వం, ప్రేమతో ఉన్నప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుందని, మందమర్రిలో 50 లక్షల రూపాయల వ్యయంతో షాది ఖానా, ఈద్గా కు ప్రహరీ గోడ ఏర్పాటు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని, సింగరేణి సంస్థతో మాట్లాడి ఈద్గా వద్ద కమాన ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సీనియర్ ముస్లిం సోదరుల నివాసాలకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ శాంతికి ప్రతీక అని, పవిత్ర పండుగ అందరి జీవితాలలో సంతోషం నింపాలని, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు ఇందిరా నగర్ రామాలయ పునః ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

- ఈ నెల 23 నుండి ఐదు రోజుల పాటు వైభవంగా వేడుకలు
- పునర్నిర్మించిన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు
- భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ పిలుపు..





**తాండూరు మున్సిపల్,మార్చి 21(సమయం న్యూస్) :** తాండూరు పట్టణంలోని ఇందిరా నగర్‌లో నూతనంగా పునర్నిర్మించిన రామాలయం పునః ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఈ నెల 23వ తేదీ నుండి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. భక్తులందరి సహాయ సహకారాలతో అంగరంగ వైభవంగా నిర్మితమైన ఈ ఏకైక రామాలయ వేడుకల వివరాలను ఆలయ ప్రతినిధులు వెల్లడించారు. పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 23వ తేదీన ఉదయం 6 గంటలకు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం ఉదయం 7 గంటలకు భద్రప్ప హనుమాన్ దేవాలయం నుండి నూతన రామాలయం వరకు మూల విరాట్ల శోభాయాత్ర నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ యాత్ర భద్రేశ్వర్ చౌక్, గాంధీ చౌక్, మర్రిచెట్టు, వివిహెచ్ఎస్, శివాజీ చౌక్ మరియు పాండురంగ దేవాలయం మీదుగా సాగి ఆలయానికి చేరుకుంటుంది పేర్కొన్నారు. అదేవిదంగా మార్చి 24: ఆలయంలో శాస్త్రోక్తంగా వివిధ హోమాలు, పూజా కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. మార్చి 25: అత్యంత కీలకమైన విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజారోహణం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనతో పాటు సీతారామచంద్ర మూర్తుల మరియు వీరాంజనేయ స్వామి ప్రతిష్ఠాపనలు నిర్వహించనున్నామని తెలిపారు. మార్చి 26: కళ్యాణోత్సవానికి సన్నాహక కార్యక్రమంగా ఎదుర్కోలు ఉత్సవం వైభవంగా జరుగుతుందన్నారు. మార్చి 27: లోక కళ్యాణార్థం శ్రీ సీతారామచంద్ర మూర్తుల కళ్యాణోత్సవంతో వేడుకలు ముగుస్తాయని వెల్లడించారు. ఈ ఐదు రోజుల ఆధ్యాత్మిక వేడుకల్లో తాండూరు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భజన కీర్తనలతో ఈ మహత్కార్యాన్ని దిగ్విజయం చేయాలని ఆలయ నిర్వాహకులు కోరారు. ఈ పుణ్యకార్యంలో భాగస్వాములు కావాలని వారు విజ్ఞప్తి చేశారు...

## దేశవ్యాప్తంగా "షహీద్ దివస్ పదయాత్ర 2026" నిర్వహణకు మై భారత్ సిద్ధం

"మై భారత్ -- నా బాధ్యత" అనే అంశంతో

763 జిల్లాల్లో యువత ఆధ్వర్యంలో కార్యక్రమం

**న్యూఢిల్లీ మార్చి21( సమయం న్యూస్) :** దేశ స్వాతంత్ర్య సమరయోధులు అమర వీరులైన భగత్ సింగ్, శివ రాం రాజ్‌గురు, సుఖ్‌దేవ్ థాపర్ త్యాగాలకు నివాళిగా, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో "మై భారత్" ద్వారా మార్చి 23, 2026న దేశవ్యాప్తంగా "షహీద్ దివస్ పదయాత్ర" నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమం "మై భారత్ -- నా బాధ్యత" అనే ప్రధాన అంశంతో చేపడుతున్నారు. ప్రతి సంవత్సరం జరుపుకునే షహీద్ దివస్, భారత స్వాతంత్ర్యం త్యాగాలు, ధైర్యసాహసాలతో సాధించబడిందనే విషయాన్ని గుర్తు చేస్తుంది. ఈ సందర్భంగా యువతలో దేశ నిర్మాణంపై బాధ్యతాభావాన్ని పెంపొందించేందుకు ఈ పదయాత్ర నిర్వహిస్తున్నారు. దేశంలోని అన్ని 763 జిల్లాల్లో ఈ పదయాత్రలు జరుగుతాయి. ప్రధాన కార్యక్రమం ఫరీదాబాద్లో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో 10,000 మందికి పైగా యువత పాల్గొననున్నారు. ఫరీదాబాద్‌లో జరిగే ప్రధాన పదయాత్రకు కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల సహాయ మంత్రి రక్షా ఖడ్సే మరియు హర్యానా క్రీడల మంత్రి గౌరవ్ గౌతమ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ పదయాత్ర ఫరీదాబాద్‌లోని కేఎల్ మెహతా దయానంద్ కళాశాల నుండి ప్రారంభమై ఘంటాఘర్, మార్కెట్ నం.5 (కేసీ రోడ్) మార్గంగా సాగి షహీద్ భగత్ సింగ్ చౌక్ వద్ద ముగుస్తుంది. మొత్తం సుమారు 2.31 కిలోమీటర్ల దూరం కవర్ చేస్తుంది. యువతలో దేశభక్తి, సేవా భావం పెంపొందించేందుకు మై భారత్ ఇప్పటికే పలు కార్యక్రమాలు నిర్వహించింది. ఇప్పటివరకు 13 జాతీయ స్థాయి, 108 రాష్ట్ర స్థాయి, 1,573 జిల్లా స్థాయి పదయాత్రలు నిర్వహించబడగా, 21 లక్షలకుపైగా యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా దేశవ్యాప్తంగా డిజిటల్ క్విజ్‌లు, "ఒక యువ అలా కూడా" అనే రీల్ పోటీలు నిర్వహించారు. అలాగే మార్చి 22న "సివిక్ సెన్స్ చాలెంజ్"లో భాగంగా శ్రమదానం, పరిశుభ్రత, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ పదయాత్ర ద్వారా యువత దేశ నిర్మాణంలో తమ పాత్రను గుర్తించుకొని, బాధ్యతాయుత పౌరులుగా ముందుకు రావాలని పిలుపునిస్తున్నారు

## పరిగిలో ఘనంగా రంజాన్ వేడుకలు..

- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు
- తెలిపిన పరిగి ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి



**పరిగి మున్సిపల్, మార్చి21(సమయం న్యూస్) :** రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పరిగి పట్టణంలోని ఈద్గాలో జరిగిన రంజాన్ వేడుకల్లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులతో కలసి ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్ వారిని "ఈద్ ముబారక్" అంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో సౌహార్దత,సోదరభావం పెంపొందాలని, అందరూ శాంతి సుఖాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22 వ తేదీన సిద్దిపేట జిల్లా నర్మేట లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పర్యటన..

- నర్మేట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి
- మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్ మార్చి21( సమయం న్యూస్).:** ఈనెల 22 ఆదివారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లాలో పర్యటించనున్నారు. నంగునూరు మండలం నర్మేట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో గత మూడు రోజులుగా రైతు మహోత్సవాలు జరుగుతున్నాయి. రైతు మహోత్సవాలకు వివిధ జిల్లాల నుండి భారీగా రైతులు తరలివస్తున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన 150 స్టాల్ లలో వ్యవసాయ యాంత్రీకరణ, ఆయిల్ ఫామ్ తోటల పెంపకంలో మెలుకువలు ,వ్యవసాయం తో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యానవన, పాడి పరిశ్రమ, మత్స్య రంగాల ద్వారా అధిక దిగుబడి సాధించడానికి శాస్త్రవేత్తల ద్వారా మెలుకువలు నేర్చుకోవడంతో ఆధునిక వ్యవసాయాన్ని అవగాహన చేసుకుంటున్నారు. రేపు 22 మార్చ్ ఆదివారం సాయంత్రం 4 గంటలకు నర్మేట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం జరగనుంది. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం పై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ,పోలీస్ కమిషనర్ ,అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు.

ముఖ్యమంత్రి పర్యటన లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించి పైలాన్ ఆవిష్కరిస్తారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శిస్తారు. తెలంగాణ లో మొట్టమొదటి ఆయిల్ రిఫైనరీ కి శంకుస్థాపన చేస్తారు. సభ కి వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రులు సూచనలు చేశారు. హెలిపాడ్ , సభ వేదిక , భద్రత, తాగు నీరు , ట్రాఫిక్ నిర్వహణ, వాహనాల పార్కింగ్ ,విద్యుత్ ,సౌండ్ సిస్టమ్, ఫైర్,అంబులెన్స్ తదితర వాటిపై అధికారులకు సూచనలు చేశారు.



రంజాన్ పండుగ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ గారి నివాసంలో జరిగిన వేడుకలకు హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ సందర్భంగా వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## కొడంగల్ పట్టణ కేంద్రంలో ఘనంగా రంజాన్ వేడుకలు.



**కొడంగల్ మున్సిపల్, మార్చి,21(సమయం న్యూస్) :** కొడంగల్ మండల కేంద్రంలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్న ముస్లిం మైనార్టీ సోదరులు,పట్టణ కేంద్రంలోని జమే మస్జీద్ నుండి ఈద్గా వరకు నడుచుకుంటూ వెళ్లి ఈద్గా దగ్గరకు చేరుకున్నారు. అనంతరం ప్రత్యేక నమాజు,ప్రార్థనలు నిర్వహించుకున్నారు, అనంతరం ముస్లిం సోదరులు కుల మత బేధాలు లేకుండా ఒకరికి ఒకరు కలుసుకొని ప్రత్యేకంగా రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ పెద్దలు, యువకులు,చిన్నారులు పాల్గొన్నారు.

## ఐటీ ఉద్యోగుల సంఖ్య తగ్గింది.ఎక్స్ లో కేటీఆర్

**హైదరాబాద్ మార్చి21( సమయం న్యూస్).:** హైదరాబాద్‌లోని ఐటీ రంగ ఉద్యోగాల సంఖ్య 2023లో ఉన్న 9.46 లక్షల నుండి 2026 నాటికి 9.39 లక్షలకు తగ్గిందని తెలంగాణ ప్రభుత్వం వారం వ్యవధిలో రెండుసార్లు అంగీకరించింది !! ఇది నిజంగా దిగ్భ్రాంతికరమైన విషయం. మొదట మార్చి 16న గవర్నర్ ప్రసంగంలో ఈ విషయాన్ని పేర్కొన్నారు, ఆ తర్వాత నిన్న డిప్యూటీ సీఎం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రసంగంలోనూ ఇదే విషయాన్ని పునరుద్ఘాటించారు. ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావమా లేక కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనా అనేది సందేహంగా ఉంది.

## ప్రపంచ జల దినోత్సవం: 2026 కాంక్లేవ్‌కు న్యూఢిల్లీలో వేదిక

**న్యూఢిల్లీ, మార్చి 21( సమయం న్యూస్) :** ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా జల శక్తి మంత్రిత్వ శాఖ మార్చి 23న న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో "నీటి కోసం పరిశ్రమ" అనే అంశంపై జాతీయ కాంక్లేవ్ నిర్వహించనుంది. కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, యువ ఆవిష్కర్తలు సహా 700 మందికి పైగా ప్రతినిధులు పాల్గొననున్నారు. ప్రతి సంవత్సరం మార్చి 22న జరుపుకునే ప్రపంచ జల దినోత్సవం త్రాగునీటి ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ, నీటి సంరక్షణపై అవగాహన పెంచడమే లక్ష్యంగా నిర్వహించబడుతుంది. ఈ ఏడాది అంతర్జాతీయ థీమ్ "నీరు మరియు లింగ సమానత్వం"గా ఉంది. ఈ కాంక్లేవ్‌లో నీటి వినియోగ సామర్థ్యం, పునర్వినియోగం, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, వాతావరణ మార్పుల ప్రభావం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. ముఖ్యంగా పరిశ్రమలను నీటి వినియోగదారుల నుంచి నీటి సంరక్షకులుగా మార్చే దిశగా చర్యలు తీసుకోవడంపై దృష్టి సారించనున్నారు. సమావేశంలో జల శక్తి హ్యాకథాన్ విజేతలకు సన్మానం చేయడంతో పాటు దేశవ్యాప్తంగా నీటి గణాంకాలకు సంబంధించిన కీలక నివేదికలను విడుదల చేయనున్నారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని కేంద్రం సూచించింది. కాంక్లేవ్ ముగింపులో పరిశ్రమల సంయుక్త ప్రకటన విడుదల చేసి, నీటి సంరక్షణకు కట్టుబాటు వ్యక్తం చేయనున్నారు.

ఇంటి పనులు చేయడం లేదని భార్యకు విడాకులు
భర్తపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు
ఇంటి పనులను ఇద్దరూ సమానంగా పంచుకోవాలన్న ధర్మాసనం
మారుతున్న కాలానికి అనుగుణంగా ఆలోచనలు మారాలని సూచన
ఈ కేసులో భర్త టీచర్ కాగా, లెక్చరర్‌గా పనిచేస్తున్న భార్య
విద్యావంతులైన వారు ఇలాంటి చిన్న కారణాలతో విడిపోవడం సరికాదన్న కోర్టు



ఇటీవల వివాహ బంధంలోకి అడుగుపెట్టిన సినీ హీరో విజయ్ దేవరకొండ గారు, హీరోయిన్ రష్మిక మందన్న గారికి ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిద్దిపేట అభివృద్ధిపై కక్షసాధింపు
## రూ.1070 కోట్ల పనుల పునరుద్ధరణకు డిమాండ్

**సిద్దిపేట, మార్చి 21 ( సమయం న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటన నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రికి బహిరంగ లేఖను విడుదల చేశారు.సిద్దిపేట నియోజకవర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కొత్తగా ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా మంజూరు కాలేదని హరీశ్ రావు ఆరోపించారు. ప్రస్తుతం సీఎం ప్రారంభించబోతున్న పనులన్నీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసి, నిధులు కేటాయించి పూర్తి చేసినవేనని తెలిపారు. "శ్రమ మాది -- శిలాఫలకం వారి" అని వ్యాఖ్యానించారు.నర్మెట్టలో రూ.300 కోట్లతో ప్రారంభించనున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రణాళికాబద్ధంగా ఏర్పాటైందని చెప్పారు. భూముల సేకరణ, నీటి వనరుల ఏర్పాటును తామే చేపట్టామని పేర్కొన్నారు. కాళేశ్వరం జలాలతో నడిచే ఈ ప్రాజెక్టును గతంలో విమర్శించిన వారు ఇప్పుడు ప్రారంభించడం విరుద్ధంగా ఉందని అన్నారు.ఆరోగ్య శాఖలో నిర్మించిన సెంట్రల్ డ్రగ్ స్టోర్, ఆయుష్ ఆస్పత్రి, పీహెచ్‌సీలు వంటి భవనాలన్నీ బీఆర్ఎస్ కాలంలోనే నిర్మించబడ్డాయని తెలిపారు. ఇప్పటికే సేవలు అందిస్తున్న భవనాలకు శిలాఫలకాలు వేయడం సరికాదని విమర్శించారు.రైతుల సమస్యలపై స్పందిస్తూ, సిద్దిపేటలో 52 శాతం రైతులకు ఇంకా రుణమాఫీ అందలేదని, మొత్తం 22,819 మంది రైతులకు సుమారు రూ.300 కోట్ల బకాయిలు ఉన్నాయని వెల్లడించారు. సీఎం పర్యటిస్తున్న నర్మెట్ట గ్రామంలోనే 350 మంది రైతులకు మాఫీ అందలేదని తెలిపారు. మూడు సీజన్ల రైతుబంధు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అలాగే, వడగండ్ల వానలతో నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం, బీమా వెంటనే చెల్లించాలని కోరారు.సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటూ ప్రభుత్వం రూ.1070 కోట్ల విలువైన పనులను రద్దు చేసిందని ఆరోపించారు. సగం పూర్తయిన వెటర్నరీ కాలేజీని కొడంగల్‌కు మార్చడం అన్యాయమని అన్నారు.రంగనాయక సాగర్ టూరిజం ప్రాజెక్ట్, కోమటి చెరువు శిల్పారామం, ఔటర్ రింగ్ రోడ్, అగ్రికల్చర్ కాలేజీ, స్పోర్ట్స్ స్టేడియం, పోలీస్ స్టేషన్లు, ఫోర్ లేన్ రోడ్లు, మార్కెట్ యార్డు వంటి అనేక పనులు నిలిచిపోయాయని తెలిపారు.రాజకీయ కక్షతో రద్దు చేసిన ఈ రూ.1070 కోట్ల అభివృద్ధి పనులను తక్షణమే పునరుద్ధరించాలని హరీశ్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## హర్మూజ్ జలసంధి తెరవాలని ఇరాన్‌కు 20 దేశాల విజ్ఞప్తి..!

ఆయిల్ రిఫైనరీలు, వాణిజ్య నౌకలపై దాడులను ఖండిస్తూ పలు దేశాల ప్రకటన.

ఇరాన్ చర్యల వల్ల ప్రజలపై ప్రభావం పడుతోందన్న ఫ్రాన్స్, జపాన్, బహ్రెయిన్, యూకే, జర్మనీ, యూఏఈ.

## రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ కలీంను కలిశారు.







**ఆదిలాబాద్ మార్చి21( సమయం న్యూస్) :** ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న అధికారి నివాసానికి వెళ్లిన కలెక్టర్, ఆయన కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలీం కలెక్టర్‌కు ఘనస్వాగతం పలికారు. రంజాన్ పర్వదిన ప్రత్యేకతలను వివరించగా, కలెక్టర్ ఆసక్తిగా తెలుసుకున్నారు. అనంతరం ముస్లిం సోదరుల పవిత్ర పండుగ ప్రాముఖ్యత, జిల్లాలో కొనసాగుతున్న సామరస్య వాతావరణంపై పరస్పరం చర్చించారు.పండుగ వేళ కలెక్టర్ స్వయంగా నివాసానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలపడం పట్ల అబ్దుల్ కలీం కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులు తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దు.. ధైర్యంగా ఉండండి

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్ మార్చి21( సమయం న్యూస్) :** జిల్లాలో సోయాబీన్ కొనుగోళ్లకు సంబంధించి రైతులకు చెల్లింపులు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యల వంటి తీవ్ర నిర్ణయాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పంటల సాగు లేదా ఇతర సమస్యలపై వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ), వ్యవసాయ అధికారులు (ఏఓ)లను సంప్రదించి తగిన సలహాలు పొందాలని సూచించారు.మానసిక ఒత్తిడితో బాధపడుతున్న రైతులు, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వం అందిస్తున్న టెలీ-మానస్ (ఒత్రీవ-పీహెచ్‌సీ) హెల్ప్‌లైన్ 14416 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ నంబర్‌కు కాల్ చేసి నిపుణులైన కౌన్సిలర్ల ద్వారా ఉచిత సలహాలు పొందవచ్చని తెలిపారు. గ్రామ స్థాయిలో ఆశా



కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఈ సేవలపై అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు.ఇటీవల ఆదిలాబాద్ గ్రామీణ మండలం అర్లి (బి) గ్రామానికి చెందిన రైతు తుడుం గణపతి ఆత్మహత్య ఘటనపై స్పందించిన కలెక్టర్,గత నవంబర్ 18, 2025న గణపతి తీసుకువచ్చిన సోయాబీన్‌లో తేమ శాతం ఎక్కువగా ఉండటంతో ఆరబెట్టి మళ్లీ తీసుకురావాలని అధికారులు సూచించినట్లు తెలిపారు. అనంతరం పట్టి నంబర్ 25ఖ133ు2324 ద్వారా 40 క్వింటాళ్ల సోయాబీన్‌ను రూ. 2,13,120లకు కొనుగోలు చేసినట్లు వివరించారు.అదేవిధంగా, కుటుంబ సభ్యుల పేర్లపై 27 క్వింటాళ్లు (రూ. 1,43,856), 14 క్వింటాళ్లు (రూ. 74,592) కొనుగోలు చేసి, మొత్తం 81 క్వింటాళ్ల సోయాబీన్‌కు సంబంధించిన మొత్తం చెల్లింపులు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా చర్యలు ప్రారంభించామని తెలిపారు. త్రీ-మెన్ కమిటీ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి విచారణ జరిపించి, నివేదిక ఆధారంగా నిబంధనల ప్రకారం పరిహారం అందేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు.

# జిల్లాలో పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు.

**సిద్దిపేట మార్చి21( సమయం న్యూస్) :** సిద్ధిపేట జిల్లా రైతుల సౌలభ్యం కోసం ప్రొద్దుతిరుగుడు , మొక్కజొన్న శనగ పంటల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది.

రైతులకు మేలు కలిగించే విధంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా జిల్లాలో పలు వ్యవసాయ మార్కెట్ యార్డులు మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (ౄూజూ) ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. అదనంగా, అల్లీపూర్ కొనుగోలు కేంద్రం సోమవారం నుండి ప్రారంభించబడుతుంది.

ప్రొద్దుతిరుగుడు (ూబఅటశ్రీశీషవతీ) కొనుగోలు వివరాలు:
కనీస మద్దతు ధర (మీూా): క్వింటాల్‌కు రూ. 7,721
సాగు విస్తీర్ణం: 12,609 ఎకరాలు
అంచనా దిగుబడి: 83,308 క్వింటాళ్లు
మొత్తం 7 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించబడ్డాయి

1. AMC Siddipet(PACS Siddipet)
2. AMC Husnabad (LSCS Husnabad)
3. AMC Gajwel (PACS Gajwel)
4. AMC Bejjanki (PACS Bejjanki)
5. AMC Thogutta (PACS Kangal)
6. AMC Mirdoddi )PACS Mirdoddi)
7. PACS Katkur

**మొక్కజొన్న కొనుగోలు వివరాలు:**
కనీస మద్దతు ధర (మీూా): క్వింటాల్‌కు రూ. 2,400
సాగు విస్తీర్ణం: 33,143 ఎకరాలు
అంచనా దిగుబడి: 8,28,575 క్వింటాళ్లు
మొత్తం 15 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించబడ్డాయి

1.AMC Siddipet(PACS Siddipet)
2.AMC Husnabad (LSCS Husnabad)
3.AMC Gajwel (PACS Gajwel)
4.AMC Chinnakodur(FSCS Allipur)
5.AMC Bejjanki (PACS Bejjanki)
6.AMC Thogutta (PACS Kangal)
7.AMC Mirdoddi )PACS Mirdoddi)
8.AMC Cherial (PACS Cherial)
9.Akbharpet-Bhoompally( PACS Mirdoddi)
10.AMC Nangunoor (PACS Nangunoor)
11.AMC Dubbaka(PACS Dubbaka)
12.Katkur (PACS Katkur)
13.Gudikandula (PACS Kangal)
14.Jagadevpur (PACS Jagadevpur)
15.AMC Koheda (PACS Koheda)

**శనగ కొనుగోలు వివరాలు:**
కనీస మద్దతు ధర (మీూా): క్వింటాల్‌కు రూ. 5,875
సాగు విస్తీర్ణం: 1,134 ఎకరాలు
అంచనా దిగుబడి: 13,120 క్వింటాళ్లు
మొత్తం 2 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించబడ్డాయి.

1.AMC Gajwel (PACS Gajwel)
2.PACS Jagdevpur

రైతులు తమ పంటలను సమీప కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వా నిర్ణయించిన కనీస మద్దతు ధరకు విక్రయించుకోవాలని విజ్ఞప్తి చేయబడింది. అవసరమైన మార్గదర్శకాలు త్వరలో జారీ చేయబడతాయి.

# భద్రాచలం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

● మంత్రి కొండా సురేఖ

**భద్రాచలం మార్చి 21( సమయం న్యూస్). :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మరియు పట్టణ సమగ్ర అభివృద్ధిపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన ఛాంబర్లో రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, జాటోత్ రామ్ చంద్ర నాయక్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. "భద్రాచలం పునర్‌నిర్మాణం మరియు పునరుజ్జీవనం" ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రణాళికల పై చర్చించారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం దేశవ్యాప్తంగా భక్తుల విశ్వాసానికి నిలయమని, ఆలయం, పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.యాత్రికుల సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పార్కింగ్ సదుపాయాలు, రహదారుల విస్తరణ, పరిశుభ్రత పరిరక్షణ వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకోవాలని అధికారులకు సూచించారు.మాడ వీధుల అభివృద్ధి, కల్యాణ మండప నిర్మాణం, రామవనం అభివృద్ధి, డిజిటల్ ఇన్ఫర్మేషన్ సెంటర్లు, తాగునీటి సరఫరా,



శుభ్రమైన మరుగుదొడ్ల ఏర్పాటు వంటి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.ఈ నెల 27న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని సూచించారు. కల్యాణ మండపాన్ని ఆకర్షణీయంగా అలంకరించడంతో పాటు లైటింగ్, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను సమృద్ధిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వృద్ధులు, దివ్యాంగుల కోసం బ్యాటరీ వాహనాలు అందుబాటులో ఉంచాలని, అగ్నిమాపక చర్యలు, అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ ఇతర అధికారులు, ప్రాజెక్ట్ రూపకర్తలు, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో పంట నష్టం పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు





**పాల్వంచ మార్చి21( సమయం న్యూస్) :** జిల్లాలోనిన్న కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వాన కారణంగా జరిగిన పంట నష్టాన్ని శనివారం వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాల్వంచ మండలం పాయకారి యానం బైలు , రాజాపురం గ్రామాల్లో మక్కజొన్న పంటను సందర్శించి నష్టం స్థాయిని అంచనా వేశారు. ప్రాథమికంగా 7 గ్రామాల్లో 190 మంది రైతులకు చెందిన సుమారు 265 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు గుర్తించినట్లు తెలిపారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తెలిపారు.

## భారత సైన్యంలో నియామకానికి ఆన్‌లైన్ నమోదు, దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

● జిల్లా కలెక్టర్

**కామారెడ్డి మార్చి21( సమయం న్యూస్) :** 1.భారత సైన్యంలో వివిధ కేటగిరీల్లో నియామకానికి సంబంధించి అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించడానికి ఆన్‌లైన్ నమోదు, దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది.

2. అగ్నివీర్ కేటగిరీల్లో అవివాహిత యువత కోసం నియామక నోటిఫికేషన్ 13 ఫిబ్రవరి 2026న www.joinindianarmy.nic.in వెబ్‌సైట్‌లో విడుదలైంది. సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ పరిధిలోని తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నివాసితుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. ఆ జిల్లాలు: ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, మహబూబాబాద్, మంచిర్యాల, మెడ్చల్ మల్కాజిగిరి, ములుగు, నాగర్‌కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్ మరియు యాదాద్రి భువనగిరి.

3. నియామకం క్రింది కేటగిరీలలో జరుగుతుంది: అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (10వ తరగతి), అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (8వ తరగతి). అభ్యర్థులు తమ అర్హతల ఆధారంగా ఏ రెండు కేటగిరీలకు దరఖాస్తు చేసుకోవచ్చు. అగ్నివీర్ కేటగిరీలకు గరిష్ట వయోపరిమితి 21 సంవత్సరాల నుండి 22 సంవత్సరాలకు పెంచబడింది. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష (జజుజు) 13 భాషల్లో (తెలుగు సహా) నిర్వహించబడుతుంది. ఘ×, డిప్లొమా, చీజజ అర్హతలు కలిగిన అభ్యర్థులకు అదనపు మార్కులు ఉంటాయి. దరఖాస్తులు కేవలం ఔద్వారా మాత్రమే సమర్పించాలి. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ 01 ఏప్రిల్ 2026. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష (జజుజు) తాత్కాలికంగా 01 జూన్ 2026 నుండి 15 జూన్ 2026 వరకు నిర్వహించబడుతుంది.అడ్మిట్ కార్డులువెబ్‌సైట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

4. అభ్యర్థులు తాజా సమాచారం కోసం www.joinindianarmy.nic.in వెబ్‌సైట్‌ను తరచూ పరిశీలించాలి, తమ నమోదు చేసిన ఈ-మెయిల్ ఐడీలను చెక్ చేయాలి. మరిన్ని వివరాల కోసం సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్‌ను 040-27740059 నంబర్ ద్వారా సంప్రదించవచ్చు.

5. నియామక ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్, నిష్పక్షపాత, పారదర్శకంగా జరుగుతుంది. ఎవరైనా మధ్యవర్తులు లేదా మోసగాళ్లు ఉద్యోగం కల్పిస్తామని చెప్పినా నమ్మవద్దు. కేవలం కష్టపడి సిద్ధమవడం ద్వారా మాత్రమే మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. మధ్యవర్తులు లేదా ఏజెంట్లకు ఇందులో ఎలాంటి పాత్ర లేదు.

# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలు





**బిజిగిరి షరీఫ్ మార్చి21( సమయం న్యూస్) :** ఆత్మపరిశుద్ధి, పాపప్రక్షాళనం, దానధర్మాచరణము, విశ్వ మానవతా ప్రబోధము, స్నేహ సౌభాతృత్వం, శాంతి సామరస్యాలకు ప్రతీకగా జమ్మికుంట మరియు బిజిగీర్ షరీఫ్ గ్రామంలో దాదాపు వందలాది పైగా ముస్లింలు శనివారం నాడు ఆనందోత్సాహల మధ్య ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ నెలసరి రోజాలను కఠిన నియామాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించిన ముస్లింలు శుక్రవారం నాటి రాత్రి షవ్వాల్ నెల చంద్ర దర్శనంతో రోజాలను (ఉపవాసాలను) విరమించి రంజాన్ పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. పండుగా రోజున తయారుచేసిన తీపి వంటకం అయిన షిర్ ఖుర్మాను స్వీకరించిన అనంతరం నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా మైదానంలో ఈద్-ఉల్-ఫితర్ పండుగ ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ఈద్గాల వద్ద మత గురువులు మౌలానా మొహమ్మద్ నౌమాన్ హష్మీ గారు చదివి వినిపించిన ఖురాన్ లోని సూక్తులను అల్లాహ్ ఆదేశాలను ముస్లిం సోదరులు ఆలకించారు. దాన గుణానికి నిదర్శనంగా పేదలకు ఫీత్ర వస్త్ర దానం తో పాటు షీర్ ఖుర్మా ను పంచారు. ఇతర మతాలకు చెందిన తమ మిత్రులకు, ఇరుగుపొరుగు వారితో పరస్పరం అలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ పండుగ సందర్భంగా పెద్దలు పిల్లలకు ఈది (నగదు రూపంలో బహుమానం) ఇవ్వడం సాంప్రదాయం. ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ తెలుపుతూ సందడిగా కనిపించారు. ఇటీవలే ఎన్నికైన బిజీగిర్ షరీఫ్ 9వ వార్డు సభ్యులు మొహమ్మద్ నయీమ-ుద్దీన్ గారికి ఈద్గా వద్ద శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి గారు, సయ్యద్ సమీర్ గారు, ఈద్గా ఒదర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్;దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు అహమ్మద్, లతీఫ్ హుస్సేన్, జలీల్ తదితరులు పాల్గొన్నారు

# ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోసం ప్రైవేట్ మెంబర్ బిల్లు: కేటీఆర్

● **తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ మీడియా సమావేశం**




**హైదరాబాద్ మార్చ్ 21( సమయం న్యూస్) :** తెలంగాణ భవన్‌లో ఈ రోజు నిర్వహించిన మీడియా సమావేశంలో కే.టి. రామారావు (కేటీఆర్) గారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి గారు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ గారు మాట్లాడుతూ, ప్రపంచ ఎన్నికల వ్యవస్థలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన "అభయహస్తం" మేనిఫెస్టో అతిపెద్ద మోసమని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 840 రోజులు గడిచినా, ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాలేదని ఆరోపించారు. మూడు బడ్జెట్‌లు దాటినా ఆరు గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అవసరమైన నిధులు విడుదల చేయకపోవడంతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి భారత రాష్ట్ర సమితి చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ తరపున ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించేందుకు ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు కేటీఆర్ వెల్లడించారు. అదేవిధంగా ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్రాఫిక్ చలాన్లను నేరుగా బ్యాంకు ఖాతాల నుండి వసూలు చేస్తామని చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అదే విధంగా గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తే ప్రజలకు రావాల్సిన డబ్బులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని చెప్పారు. దరఖాస్తులు ఇవ్వాల్సిన అవసరం లేకుండా, హామీలు అమలు కాకపోతే ప్రజలు కోర్టును ఆశ్రయించి ప్రభుత్వంపై కేసు వేయగలరని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ, బీఆర్ఎస్ పార్టీ తరపున వచ్చే శుక్రవారం శాసనసభ మరియు శాసనమండలిలో ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ముస్సోరిలో జాతీయ పరిపాలన అకాడమీలో శిక్షణ విజయవంతం

● **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాల పల్లి మార్చి21( సమయం న్యూస్). :** ముస్సోరిలోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని మసూరీలో ఉన్న లాల్ బహాదూర్ శాస్త్రి జాతీయ పరిపాలన అకాడమీ లో నిర్వహించిన ప్రతిష్టాత్మక శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విజయవంతంగా పూర్తి చేశారు. మార్చి 16 నుండి 20, 2026 వరకు నిర్వహించిన "డిజిటల్ రూపాంతరణ కోసం ఏఐ ఛాంపియన్స్ ప్రోగ్రామ్" (ూ× జష్ఘుఎజూఅశీఅ్రాతీశీ-స్త్రతీఘుఎఎవ టశీతీ ఐఱస్త్రఱ్ఘుశ్రీ ఎతీఘుఅంటశీతీఎ్‌అశీఅ) లో ఆయన పాల్గొని శిక్షణను పూర్తిచేశారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ పరిపాలనలో ఆధునిక సాంకేతికతల వినియోగం, ముఖ్యంగా కృత్రిమ మేధస్సు (ూ×) ఆధారిత సేవలకు ఉపయోగపడుతుంది. ఈ శిక్షణ ద్వారా డిజిటల్ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు అవసరమైన నైపుణ్యాలు, పరిజ్ఞానం లభించనున్నాయిమ్. భవిష్యత్తులో జిల్లాలో పరిపాలనను మరింత పారదర్శకంగా, వేగవంతంగా మరియు ప్రజల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడనుంది. ఈ సందర్భంగా అధికారులు రాహుల్ శర్మను అభినందించారు. లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ నాలుగు రోజుల పాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన కృత్రిమ మేధస్సు (ఏఐ) శిక్షణ కార్యక్రమానికి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన జిల్లా కలెక్టర్లలలో ఆయన ఒకరు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆధునిక సాంకేతికతలు, ప్రభుత్వ పరిపాలనలో కృత్రిమ మేధస్సు వినియోగం, ప్రజలకు వేగవంతమైన మరియు పారదర్శక సేవలందించడంలో డిజిటల్ పరిజ్ఞానం పాత్ర వంటి ముఖ్యాంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, జిల్లాలో పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, ప్రజలకు త్వరితగతిన మరియు నాణ్యమైన సేవలు అందించేందుకు ఈ ఏఐ శిక్షణ ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఈ ప్రతిష్ఠాత్మక శిక్షణ కార్యక్రమానికి తనను ఎంపిక చేయడం గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆధునిక సాంకేతికతలను వినియోగించి ప్రజా సేవలను మరింత మెరుగుపరచడానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# ప్రపంచ అటవీ దినోత్సవం ఘనంగా నిర్వహణ

● **పర్యావరణ సంరక్షణపై కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పిలుపు**






**హనుమకొండ: మార్చి 21,( సమయం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖ, హనుమకొండ జిల్లా, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ అటవీ దినోత్సవాన్ని కాకతీయ జూలాజికల్ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం భాగంగా జిల్లా అటవీ శాఖాధికారి బి. లావణ్య, ఫారెస్ట్ కాంప్లెక్స్, సుబేదారినుంచి కాకతీయ జూలాజికల్ పార్క్ వరకు నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పర్యావరణ పరిరక్షణపై ప్రాధాన్యతను వివరించారు. అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, దాని కోసం అడవులకు వెళ్లాల్సిన అవసరం లేదని, ఇళ్ల పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. మట్టి పాత్రల్లో నీరు, ఆహారం ఉంచడం ద్వారా పక్షులు, జీవజాలానికి సహాయపడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

కార్యక్రమంలో అసిస్టెంట్ క్యూరేటర్ బి. మయూరి, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యులు ఇందారం నాగేశ్వర్ రావు, చెలుపూరి శ్యామ్ సుందర్, పిట్టల రవి బాబు, కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ తిప్పని రాధిక, జిల్లా అటవీ శాఖ సిబ్బంది, జూ పార్క్ సెక్షన్ ఆఫీసర్లు సురిదాస్, శివ కుమార్, బీట్ ఆఫీసర్లు శారద, శ్వేత, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తారా ప్రభుత్వ కళాశాలలో మార్చి 23న ఎం ఎస్ ఎన్ లాబొరేటరీస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్

**సంగారెడ్డి, మార్చి 21:( సమయం న్యూస్)** స్థానిక తారా ప్రభుత్వ స్వయంప్రతిపత్తి కళాశాల, సంగారెడ్డిలో ఈ నెల 23వ తేదీ (సోమవారం) ప్రముఖ ఫార్మాస్యూటికల్ సంస్థ 'మీచీ లాబొరేటరీస్', రుద్రారం ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. ప్రవీణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్లేస్‌మెంట్ సెల్, తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ మరియు కెమిస్ట్రీ విభాగం సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్లేసెమెంట్ డ్రైవ్ ఈ నెల 23 న ఉదయం 10:00 గంటల నుండి సంగారెడ్డి తారా ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో జరుగుతుందని తెలిపారు. బి ఎస్సి (కేమిస్ట్రీ )/ ఎం ఎస్సి (ఆర్గానిక్ కెమిస్ట్రీ )చదువుతున్న లేదా పూర్తి చేసిన అభ్యర్థులు, ఫైనల్ ఇయర్ చదువుతున్న లేదా పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ వెంట రెజ్యూమ్ (=వంబఎవ), విద్యార్హతల కాపీలు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల విద్యార్థులకు ఇది మంచి ఉద్యోగావకాశమని, అర్హులైన అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. ప్రవీణ, ప్లేస్‌మెంట్ సెల్ కన్వీనర్ వీరేందర్, కెమిస్ట్రీ విభాగాధిపతి డా. వినోద్ కుమార్ గౌడ్ మరియు ూఖజ కన్వీనర్ డా. సుచిత్ర సింగ్ ఆ ప్రకటనలో తెలిపారు.

# బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో హనుమాన్ దీక్ష





**బాన్సువాడ మార్చి21( సమయం న్యూస్) :** పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ దుర్గా ప్రసాద్ స్వామిజి గారి ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి దీక్ష స్వాముల సామూహిక మహా మండలపూజ మరియు అష్టోత్తర శతకుండాత్మక (108) సుందరకాండ పారాయణ సహిత 162వ హనుమాన్ మహాయజ్ఞంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు శ్రీ పోచారం శంభు రెడ్డి - శ్రీమతి ప్రేమల దంపతులు, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి గారు. ఈ ఆంజనేయస్వామి దీక్ష స్వాముల సామూహిక మహా మండలపూజలో పాల్గొన్న బాన్సువాడ పట్టణ,నాయకులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు

# ప్రజా పాలనలో - రైతు ఉత్సవాలు

**పెద్ద సంఖ్య లో రైతులు పాల్గొనాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**



**జనగాం మార్చి21( సమయం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా.. వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న రైతు ఉత్సవాల్లో భాగంగా ఈనెల 22న సిద్దిపేట జిల్లా నంగనూరు మండలం చెందిన నర్మెట్ట గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సందర్శన, రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమానికి జిల్లా నుండి పెద్ద సంఖ్య లో రైతులు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ శనివారం ఒక ప్రకటన లో కోరారు. ఇప్పటికే మన జనగామ జిల్లా నుండే కాకుండా పలు ఇతర జిల్లాల నుండి నర్మెట్టలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు ఏర్పాటుచేసిన వివిధ ఎగ్జిబిషన్, స్టాల్స్ ను గత మూడు రోజులుగా పలువురు రైతులు సందర్శిస్తున్నరన్నారు అయితే ఈ నెల 22న గౌరవ ముఖ్యమంత్రి గారి సమక్షంలో రైతు భరోసా నిధుల విడుదల కూడా జరుగుతున్న సందర్భంగా...మన జిల్లా నుండి కూడా రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని.. అందుకు సంబందించి వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేసారన్నారు జిల్లా లోని 12 మండలాల నుండి 39 ప్రత్యేక ఆర్టీసీ బస్సులలో రైతులు ఈ కార్యక్రమంలో హాజరు కావడానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు అదేవిధంగా జిల్లాలో గల 1,98, 072 మంది రైతులకు తొలి విడతగా ఒక ఎకరం వరకు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్టు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఆయిల్ పామ్ రైతులు, మహిళా రైతులు, యువ రైతులు మరియు అభ్యుదయ రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని కలెక్టర్ కోరారు.

## జనగణన - 2026 టెక్నికల్ అసిస్టెంట్, మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టులకు అర్హుల ఎంపిక

### అత్యంత పారదర్శకంగా ప్రక్రియ ...జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగాం మార్చి21( సమయం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనగణన - 2026 కోసం జిల్లాలో కాంట్రాక్టు ప్రాతిపదికన (16) టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు, (1) మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టుకు గత వారం రోజుల క్రితం జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు.

ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులకు గాను మొత్తం (243) మంది దరఖాస్తు చేసుకోగా, అందులో భాగంగ యోగ్యత (మెరిట్) ఆధారంగా తీసుకొని (84) మంది అభ్యర్థులకు శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో నైపుణ్య పరీక్ష (ఎస్కిల్ టెస్ట్) నిర్వహించామని తెలిపారు.

ఈ నైపుణ్య పరీక్ష (ఎస్కిల్ టెస్ట్)లో ఉత్తమ మార్కులతో ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించిన వారిని పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందని స్పష్టం చేశారు. అదే విధంగా మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టుకు గాను మొత్తం (52) మంది దరఖాస్తు చేసుకోగా, అందులో భాగంగా 1:6 రేషియోలో యోగ్యత (మెరిట్) ఆధారంగా తీసుకొని (6) మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, అలాగే వారి ఇంటర్, పదవ తరగతి మార్కులను పరిశీలించి, పారదర్శకంగా ఒకరిని ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి ( ఇంచార్జి )రవికాంత్, సీపీఓ చిన కోట్యా నాయక్, సూపరింటెండెంట్ ఫణి కుమార్ పాల్గొన్నారు

## రేపే రైతు భరోసా నిధుల జమ.. మూడు విడతల్లో రూ.9,000 కోట్ల పంపిణీకి శ్రీకారం

**హైదరాబాద్: మార్చి 21( సమయం న్యూస్) :** తెలంగాణ అన్నదాతలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు భరోసా డబ్బులు రేపు జమ కానున్నాయి. యాసంగి సీజన్ ప్రారంభం నుంచి పెట్టుబడి సహాయం కోసం రైతులు ఎదురుచూస్తున్న ఈ సమయంలో ఈ నెల 22 నుంచి రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో జిల్లాలోని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ సాగు పెట్టుబడి కోసం రైతులు ఇబ్బంది పడకుండా ఉండాలని రేపే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట వేదికగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో సీఎం స్వయంగా బటన్ నొక్కి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ నిధుల విడుదలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్ర ఖజానాపై భారం పడకుండా, అదే సమయంలో రైతులకు సకాలంలో సాయం అందేలా ప్రభుత్వం ఒక పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది.

ఇందులో భాగంగా మొత్తం నిధులను ఒకేసారి కాకుండా మూడు విడతల్లో పంపిణీ చేయాలని నిర్ణయించారు. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకే ఈ నగదు జమ కానుంది. తొలి విడతలో భాగంగా దాదాపు 70 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది.

ఒక ఎకరం వరకు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతుల ఖాతాల్లోకి ఈ నెల 22న రూ. 3,590 కోట్లు చేరనున్నాయి. ఈ విడత పూర్తయిన సరిగ్గా 20 రోజుల తర్వాత రెండో విడత నిధులు విడుదల చేస్తారు. రెండో దశలో సుమారు రూ. 2,650 కోట్లను పంపిణీ చేయాలని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనివల్ల ఎక్కువ భూమి ఉన్న రైతులకు కూడా ఆర్థిక తోడ్పాటు అందనుంది. ఇక ఏప్రిల్ నెలాఖరు నాటికి మూడో విడత నిధులను కూడా ఇచ్చేసి, ఈ సీజన్ రైతు భరోసా ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేయనుంది. మొత్తంగా మూడు విడతల్లో కలిపి సుమారు రూ. 9,000 కోట్లు రైతుల చేతికి అందనున్నాయి. గతంలో నిధుల విడుదల ఆలస్యమవడంతో రైతులు పడ్డ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ ఏప్రిల్ లోపే పంపిణీ పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతు కుటుంబాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## అఫ్గాన్ ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడిలో 400మంది మృతి..

అఫ్గానిస్థాన్ రాజధాని కాబుల్లో భారీ విషాదం చోటుచేసుకుంది. మాదకద్రవ్యాలకు బానిసలైన వారికి చికిత్స అందిస్తున్న ఓ పెద్ద ఆస్పత్రిపై జరిగిన వైమానిక దాడిలో భారీ ప్రాణనష్టం సంభవించింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఇప్పటికే 400కు చేరగా.. 250మందికి పైగా గాయపడినట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అఫ్గానిస్థాన్లోని ఇస్లామిక్ ఎమిరేట్ డిప్యూటీ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపిన వివరాల ప్రకారం.. కాబూల్లో ఉన్న 2వేల పడకల సామర్థ్యం గల ఒమిద్ అడిక్షన్ ట్రీట్మెంట్ ఆస్పత్రిపై రాత్రి సుమారు 9 గంటల సమయంలో వైమానిక దాడి జరిగినట్లు తెలిపారు. ఈ దాడి వల్ల ఆస్పత్రి భవనం పెద్ద భాగం పూర్తిగా ధ్వంసమైందని పేర్కొన్నారు. ఘటన తర్వాత ఆస్పత్రిలో భారీగా మంటలు చెలరేగడంతో పరిస్థితి మరింత విషమంగా మారింది. దాడి జరిగిన సమయంలో ఆస్పత్రిలో వందల సంఖ్యలో రోగులు చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు. మాదకద్రవ్యాలకు బానిసలైన వారికి చికిత్స అందించే ప్రత్యేక కేంద్రంగా ఈ ఆస్పత్రి పనిచేస్తోంది. ఒకేసారి పెద్ద సంఖ్యలో రోగులు, వైద్య సిబ్బంది అక్కడ ఉండటం వల్లే ప్రాణనష్టం అధికంగా జరిగిందని అఫ్గాన్ అధికారులు పేర్కొన్నారు. దాడి తర్వాత వెంటనే అగ్నిమాపక సిబ్బంది, రక్షణ బృందాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. ఆస్పత్రి భవనంలో చెలరేగిన మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. శిథిలాల కింద ఇంకా పలువురు చిక్కుకుపోయి ఉండే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దీంతో రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి.



రంజాన్ పర్వదినం సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి , బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్ గారిని శనివారం ఎర్రవెల్లి నివాసంలో వారి చిన్ననాటి స్నేహితుడు , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహమ్మద్ జహంగీర్ , బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకుడు జుబేర్ మహమ్మద్ , కుటుంబ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ అధినేత వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఖాజాగూడ హెరిటేజ్ రాక్ అభివృద్ధిపై సీఎంసీ కమిషనర్ సృజన ప్రత్యేక దృష్టి

### రాక్ గార్డెన్, సరస్సుతో అనుసంధానం, రక్షణ చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం

**సైబరాబాద్, 21మార్చి సమయం న్యూస్ :** ఖాజాగూడ హెరిటేజ్ రాక్ అభివృద్ధిపై సీఎంసీ కమిషనర్ సృజన ప్రత్యేక దృష్టి సారించారు. ఖాజాగూడ హెరిటేజ్ రాక్‌ను శేరిలింగంపల్లి జోన్ కమిషనర్, ఏసీ యూబీడీ, నార్సింగి, శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ల తో కలిసి శనివారం సందర్శించారు. 'సేవ్ ది రాక్స్' సంస్థ సభ్యులు సంగీత, రుత్విక్ రాళ్ల చారిత్రక ప్రాధాన్యతను కమిషనర్ కు వివరిస్తూ, ప్రత్యేక రాక్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాళ్ల నిర్మాణాల ప్రత్యేకతలు,సందర్శన స్థలాలను కమిషనర్‌కు సభ్యులు వివరించారు. రాళ్ల పరిరక్షణతో పాటు ఖాజాగూడ ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ ఆదేశించారు. హెచ్ఎండీఏ, హైడ్రా, సీఎంసీ సంస్థల సమన్వయంతో పచ్చదనంతో కూడిన రాక్ గార్డెన్ రూపకల్పన చేయాలని సూచించారు. ఖాజాగూడ సరస్సుతో అనుసంధానం చేయడం, రాళ్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అదేవిధంగా భౌగోళిక, భూ వివరాలను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన అనుమతుల కోసం రెవెన్యూ శాఖ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.



ఈ ప్రాంతాన్ని అర్బన్ లంగ్ స్పేస్ గా , ట్రెక్కింగ్, రాక్ క్లైంబింగ్, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశం ఉందని, ఆ దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ సూచించారు .

## మహబూబాబాద్‌లో అటవీ శాఖ అంతర్జాతీయ అటవీ దినోత్సవం 2026

**మహబూబాబాద్ జిల్లా। భద్రాద్రి సర్కిల్**

**థీమ్: "అడవులు & ఆర్థిక వ్యవస్థలు"। 21 మార్చి 2026**

మహబూబాబాద్ మరియు గూడూరు వన్యప్రాణి సంరక్షణ విభాగం (ఔవీ డివిజన్), తమ పరిధిలోని పలు రేంజ్‌లలో సమన్వయంతో కూడిన క్షేత్రస్థాయి కార్యక్రమాలతో 21 మార్చి 2026న అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని పాటించింది. పర్యావరణ సమగ్రతకు, సుస్థిర ఆర్థిక శ్రేయస్సుకు మధ్య ఉన్న విడదీయరాని సంబంధాన్ని నొక్కిచెబుతూ, ఐక్యరాజ్యసమితి ప్రకటించిన "అడవులు ఉ ఆర్థిక వ్యవస్థలు" అనే ప్రపంచ థీమ్‌కు అనుగుణంగా ఈ వేడుకను నిర్వహించారు.

ఈ సందర్భంగా చేపట్టిన కార్యక్రమాలలో ప్రజల్లో అవగాహన ర్యాలీలు, పాఠశాలల్లో విద్యా ప్రచారం, పర్యావరణ సున్నిత ప్రాంతాలలో పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమాలు, మరియు వేట నిరోధక అమలు కార్యకలాపాలు ఉన్నాయి.



**ప్రజా అవగాహన ర్యాలీలు --- మహబూబాబాద్, గూడూరు బయ్యారం రేంజ్‌లు**

మహబూబాబాద్, గూడూరు మరియు బయ్యారం రేంజ్‌ల అటవీ శాఖ సిబ్బంది 21 మార్చి 2026న తమ తమ అధికార పరిధిలో ప్రజా అవగాహన ర్యాలీలను నిర్వహించారు. సిబ్బంది యూనిఫాంలో సమావేశమై, 'అంతర్జాతీయ అటవీ దినోత్సవం 2026' అనే నినాదాన్ని కలిగి ఉన్న బ్యానర్లను ప్రదర్శిస్తూ పట్టణ ప్రాంతాల గుండా కవాతు చేశారు. ఈ సందర్భంగా అడవుల పర్యావరణ, ఆర్థిక ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేశారు.




**ప్రజా ర్యాలీలో అటవీ శాఖ సిబ్బంది, 21 మార్చి 2026**

**విద్యా అవగాహన కార్యక్రమం --- గంగారం రేంజ్**

గంగారం రేంజ్‌లో, 21 మార్చి 2026 ఉదయం స్థానిక పాఠశాలల అధికారుల సమన్వయంతో ఒక విద్యా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. అటవీ శాఖ అధికారులు సమావేశమైన విద్యార్థులను ఉద్దేశించి అడవుల పర్యావరణ విధులు, వాటి పరిరక్షణలో శాఖ పాత్ర, మరియు అడవులు సమీప సమాజాలకు, విస్తృత ఆర్థిక వ్యవస్థకు అందించే వివిధ ప్రయోజనాల గురించి ప్రసంగించారు.

యువ తరాలలో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడానికి మరియు అటవీ వనరుల పట్ల సంరక్షణా భావాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం రూపొందించబడింది.

**పరిశుభ్రతా కార్యక్రమం --- భీమునిపదం జలపాతం, గూడూరు రేంజ్**

గూడూరు రేంజ్ పరిధిలోని పర్యావరణ పర్యాటక ప్రదేశమైన భీమునిపదం జలపాతం వద్ద 21 మార్చి 2026న పరిశుభ్రతా కార్యక్రమం నిర్వహించబడింది. రేంజ్ స్థాయి అధికారుల నేతృత్వంలో అటవీ శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది, అటవీ జలాశయం మరియు దాని పరిసర ప్రాంతాలలో పేరుకుపోయిన వ్యర్థాలను సేకరించారు. 1967 తెలంగాణ అటవీ చట్టం ప్రకారం తమకున్న బాధ్యతలకు మరియు విస్తృత పర్యావరణ పరిరక్షణ విధులకు అనుగుణంగా, అటవీ జలాశయాలు మరియు పర్యావరణ పర్యాటక ప్రదేశాల పర్యావరణ నాణ్యతను కాపాడటానికి అటవీ శాఖ కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం నిరూపించింది.

గూడూరు రేంజ్‌లోని భీమునిపదం జలపాతం వద్ద పారిశుధ్య కార్యక్రమం --- సేకరించిన వ్యర్థ పదార్థాలను సిబ్బందితో కలిసి పరిశీలించారు

**వేట నిరోధక ఆపరేషన్ --- "ఉచ్చును పట్టుకోండి" ఉచ్చుల నిర్మూలన కార్యక్రమం**

డివిజన్ యొక్క కొనసాగుతున్న వేట నిరోధక వ్యూహంలో భాగంగా, నిర్దేశిత "ఉచ్చును పట్టుకోండి" కార్యక్రమం కింద 20 మార్చి 2026న ఉచ్చుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించబడింది. క్షేత్రస్థాయి సిబ్బంది అటవీ ప్రాంతాల నుండి పెద్ద మొత్తంలో తీగ ఉచ్చులను స్వాధీనం చేసుకున్నారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 ప్రకారం వీటిని కలిగి ఉండటం మరియు ఉపయోగించడం నేరం అని డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ విశాల్ బత్తుల ఐఎఫ్ఎస్, తెలిపారు.





పరమత సహనాన్ని, మత సామరస్యాన్ని, ఆధ్యాత్మికతను చాటే పవిత్రమైన పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర జాతి పితా కేసీఆర్ గారిని కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియాజేసిన కెసిఆర్ సార్ చిన్నానాటి స్నేహితుడు ములుగు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, మరియు తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ఉప అధ్యక్షులు మరియు ఏజెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబేర్ పాషా కుటుంబ సభ్యులు.

రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**